నేటి దినపత్రిక
సూర్య
18వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
బుధవారం 29 జనవరి 2025 : పేజీలు 8

# అందరి మన్ననలు పొందుతున్న నేటి దినపత్రిక సూర్య

**-నేటి దినపత్రిక సూర్య డైరీ ఆవిష్కరణ -అభినందించిన చమర్తి జగన్ మోహన్ రాజు**



**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్** నిజాన్ని నిర్భయంగా రాస్తూ, ఎప్పటి కప్పుడు సమస్యలను ఎత్తిచూపుతూ, అందరి పక్షంగా నిలుస్తున్న నేటి దినపత్రిక సూర్య మరింత గొప్పగా నిలవాలని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు ఆకాంక్షించారు. మంగళవారం రాజంపేట పార్లమెంట్ క్యాంప్ కార్యాలయం నందు నేటి దినపత్రిక సూర్య డైరీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలుగా మీడియా ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొని, ఇప్పటికీ నిఖార్సైన వార్తలకు వేదికగా నిలవడం చాలా ఆనందంగా ఉందని, భవిష్యత్తులో మరింత గొప్పస్థాయి నేటి దినపత్రిక సూర్య నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికే ఆదర్శంగా.. ఆటోమేషన్ కిచెన్‌లను తీర్చిదిద్దుతాం

**-జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**



**కడప, మేజర్‌న్యూస్:** ఆకాంక్షిత జిల్లాలో ఎంపికైన ఆకాంక్షిత బ్లాకులలో పైలెట్ ప్రాజెక్టు క్రింద ఏర్పాటు చేస్తున్న ఆటోమేషన్ కిచెన్స్ (మోడల్ కిచెన్) లను రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు.ఆకాంక్ష బ్లాకుల అభివృద్ధి పరిశీలనలో భాగంగా... మంగళవారం చింతకొమ్మ దిన్నె మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల, జె. కొత్తపల్లె ఉన్నత పాఠశాలలను జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు.మొదటగా చింతకొమ్మ దిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జె. కొత్తపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లలో నిర్మించ తలపెట్టిన ఆటోమేషన్ ఆఫ్ కిచెన్స్ (మోడల్ కిచెన్) భవన నిర్మాణాలకు సంబంధించి స్థల పరిశీలన, అనుకూలతలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సంబందిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వంట నిర్వాహకులతో మాట్లాడారు. ప్రస్తుతం నిర్వహణలో ఉన్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం వంట నిర్వాహకులతో మాట్లాడి మిగతా 2లో

# తంబళ్లపల్లిలో తెలుగు తమ్ముళ్ల "రచ్చ"





**లోకేష్ పుట్టినరోజు సందర్భంగా బయటపడ్డ విభేదాలు**

**-ఒకరిపై ఒకరు దాడులు - ఒకరిపై ఒకరు ఫిర్యాదులు**

**-కొట్టుకుంటున్న టిడిపి కేడర్.. ఎంజాయ్ చేస్తున్న వైసిపి**

**-ఓటమి ఎదురైన మారని టిడిపి తీరు**

ఎక్కడైనా అధికార పక్షానికి ప్రతిపక్షానికి మధ్య పచ్చగడ్డి వేస్తే బగ్గుమనే పరిస్థితులు ఉంటాయి. కానీ అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి నియోజకవర్గం లో మాత్రం తెలుగు తమ్ముళ్ల మధ్య రచ్చలో వైసీపీ చలికాన్పుకుంటుంది. ఏమాత్రం పోరాడాల్సిన అవసరం లేకుండా వైసిపి సైలెంట్ గా ఉన్న వీళ్ళకి వీళ్లే దాడులు చేసుకుంటూ ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్నారు. మరి తంబళ్లపల్లిలో జరుగుతున్న తంతు అధిష్టానం గమనిస్తుందో లేదో తెలియదు కానీ ఇక్కడ జరుగుతున్న తీరుతో టిడిపికి మాత్రం భవిష్యత్తులో కూడా గెలుపు అవకాశాలు దక్కే దాఖలాలు కనిపించడం లేదని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** రాష్ట్రమంతా కూటమి గాలి బలంగా వీచినా అక్కడ మాత్రం టిడిపి బొక్క బోర్ల పడింది. వైసీపీకి బలమైన నియోజకవర్గం, పెద్దిరెడ్డి కుటుంబహవా బలంగా ఉన్న నియోజకవర్గంలో కొత్త వ్యక్తిని రంగంలోకి దించడం తో ఓటమి ఎదురైందని పలువురు తెలుగు తమ్ముళ్లే బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. అయితే రాజకీయాలలో గెలుపోటములు సహజమే అయినా ప్రస్తుతం అధికారంలో ఉన్న టిడిపి పార్టీ భవిష్యత్తులో కూడా ఈ నియోజకవర్గంలో గెలుపు అవకాశాలు దక్కించుకో లేదని ప్రస్తుతం నియోజకవర్గంలో జరుగుతున్న సంఘటనలు స్పష్టంగా తెలియజేస్తున్నాయి. నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్న జయ చంద్రారెడ్డి తో పాటు మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్‌వర్గం బలంగాఉంది. ఇటీవల కాలంలో ఒకరిపైఒకరు ఆరోపణలు ప్రత్యారోపణలతో పాటు, నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా జరిగిన దాడులు, చిరిగిన బ్యానర్లు చూస్తుంటే మిగతా 2లో

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

**-రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**లక్కిరెడ్డిపల్లె, మేజర్ న్యూస్:** క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళ వారం లక్కిరెడ్డిపల్లె మండల కేంద్రంలోని రామాపురం రోడ్డులో నిర్వహించారు మండల స్థాయి మిగతా 2లో



## ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండడమే లక్ష్యం

# వ్యవసాయంతో పాటు ఆక్వా అభివృద్ధి

**-పోలిచెరువులో ఐదు లక్షల చేప పిల్లలను వదిలిన చమర్తి**

**-మత్స్య సంపదను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక చర్యలు**



**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో వ్యవసాయంతో పాటు ఆక్వా రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. మంగళవారం మిగతా 2లో

# సామాజిక తనిఖీలో వెలుగులోకి ఆసక్తికర విషయాలు

**- కస్తూర్బా విద్యార్థినీల చేత వెట్టిచాకిరీ పనులు**

**- ఎస్.ఓ వ్యవహార శైలిని ఎండగట్టిన విద్యార్థినిలు**

**- చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రుల డిమాండ్**

**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం నిర్వహిస్తున్న కస్తూరిబా పాఠశాలలో రెండు రోజులుగా సామాజిక తనిఖీ బృందం సామాజిక తనిఖీ నిర్వహిస్తుంది.సామాజిక తనిఖీలు భాగంగా రెండో రోజైన మంగళవారం ప్రభుత్వం కస్తూర్భా పాఠశాల యాజమాన్యం,విద్యార్థులకు అందిస్తున్న నిధులు, వాటి సద్వినియోగం,విద్యార్థులకు అందుతున్న నిధులపై సామాజిక తనిఖీ బృందం కస్తూరిబా పాఠశాలలో ఉపాధ్యా యులు సిబ్బంది,విద్యార్థులతో జరుగుతున్న విషయాలపై ఆరా తీయడం జరిగింది.రెండు రోజులపాటు జరిగిన సామాజిక తనిఖీ అనంతరం సోమవారం కస్తూర్భా పాఠశాలలో ఆరవ తరగతి నుండి ఇంటర్ సెకండియర్ వరకు మిగతా 2లో



## ఘనంగా లాలా లజపతిరాయ్ జయంతి



**వాల్మీకిపురం,మేజర్ న్యూస్ :** స్వాతంత్ర సమరయోధుడు,రచయిత,పంజాబ్ కేసరి లాలా లజపతిరాయ్ జయంతిని జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండలంలోని గండబోయినపల్లి గ్రామం జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు ప్రభు చరణ్ మాట్లాడుతూ చిన్నతనం నుండి తల్లిదండ్రుల నుంచి ప్రేరణ పొంది దేశభక్తి, అంకితభావం,క్రమశిక్షణతో లాలా లజపతిరాయ్ పెరిగారన్నారు.20 ఏళ్లకే గొప్ప న్యాయవాదిగా పేరు గడించడమే కాక దేశమాత విముక్తి కోసం సర్వస్వాన్ని త్యాగం చేయడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారన్నారు.బెంగాల్ విభజన,సహాయ నిరాకరణ,సైమన్ కమిషన్ వ్యతిరేక ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని వేల మంది సాధారణ ప్రజలను స్వతంత్ర పోరాటంలో పాల్గొనే విధంగా మేల్కొల్పారన్నారు.రచయితగా పలు పుస్తకాలు రచించారన్నారు.నేను మరణించవచ్చు కానీ నా నుండి వెలువడే ప్రతి నెత్తురు చుక్కనుండి లక్షలాది స్వాతంత్ర సమరయోధులు ఉద్భవిస్తారు అన్న లాలా లజపతిరాయ్ ఎందరో స్వాతంత్ర ఉద్యమకారులకు స్ఫూర్తినిచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రెడ్డి మోహన్,ఉపాధ్యాయులు మురళి,శ్రీకాంత్,కిషోర్,శేఖర్,శ్రీలత, సిలార్బి,సిరాజున్నిసా, ఉషారాణి,రూప విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ కంప్యూటర్ ఆపరేటర్‌గా అవార్డు అందుకున్న నవకాంత్ బాబు



**పీలేరు మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా పీలేరు మండల అభివృద్ధి కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులను నిర్వహిస్తున్న సి. నవకాంత్ బాబు ఈనెల 26న జరిగిన గణతంత్ర దినోత్సవ సందర్భంగా అన్నమయ్య కలెక్టర్ చామకూరి శ్రీధర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా నవకాంత్ బాబు మాట్లాడుతూ తాను ఇక్కడ బాధితులు చేపట్టినప్పటి నుండి విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటి పనులు అప్పటికే చేస్తూ పై అధికారులకు పంపిస్తున్నామని ఈ అవార్డు వల్ల మరింత బాధ్యత పెరిగిందని నవ కాంత్ బాబు అన్నారు.

## నాపై ఆరోపణలు వాస్తవం కాదు : కోటపల్లి ఎంపీటీసీ

**పీలేరు మేజర్ న్యూస్:** రెండు రోజులకు మునుపు పీలేరు మండలం వేపులు బైలుకు చెందిన కే శంకరయ్య అనే వ్యక్తి నా ద్వారా ప్రాణహాని ఉందని పీలేరుపోలీసులకు చేసినఫిర్యాదులో వాస్తవాలు లేవని ఎంపీటీసీ కంభం నరసింహారెడ్డి మంగళవారం మీడియా ప్రతినిధులకు తెలిపారు ఆయన మాట్లాడుతూ గతంలో శంకరయ్య కుటుంబ సభ్యులకు సంబంధించిన ఆస్తిని కొనుగోలు చేశామని అయితే ప్రస్తుతం తమ కుటుంబ సభ్యులకు సంబంధించిన ఆస్తులను కొనుగోలు చేశామని ఈ ఆస్తి న్యాయపరంగా చట్టపరంగానే కొనుగోలు చేశామని అయితే వ్యక్తిగతంగా ఇతరులు మాటలు విని ప్రలోభాలకు లోనై నన్ను ఇబ్బంది పెట్టాలని దురుద్దేశంతో అవాస్తవాలను మీడియాకు పోలీసులకు ఫిర్యాదు చేయడం విచారకరమని . గతంలో నాకు ఎలాంటి నేర ప్రవృత్తి లేదని పీలేరు మండలంలో గౌరవంగా ఉంటూ ప్రజలకు సేవ చేస్తూ ఒక ఎంపీటీసీగా ఉన్నానని నర్సింహారెడ్డి తెలిపారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

**(మొదటి పేజీ తరువాయి)**వాలీబాల్ టోర్నమెంట్ ను రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రహారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ప్రతి ఒక్కరు క్రీడలలో పాల్గొని తమ శరీరదారుఢ్యాన్ని పెంపొందించు కోవాలన్నారు. లక్కిరెడ్డిపల్లి మండలంలో మండల యువ నాయకులు షేక్ అరీఫుల్లా ఆధ్వర్యంలో బాస్ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈనెల 28,29,30 తేదీలు మూడు రోజులపాటు జరిగే ఈ టోర్నమెంట్లో లక్కిరెడ్డిపల్లె, రామాపురం, గాలివీడు, చక్రాయపేట, మండలాలలోని క్రీడాకారులు పాల్గొంటున్నారని ఈ పోటీలలో ఓడిన వారు నిరుత్సాహం చెందకుండా రాబోయే క్రీడలలో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. బాస్ వాలీబాల్ టోర్నమెంట్ లో మొదటి బహుమతిగా 25000, రెండవ బహుమతి 15000, మూడవ బహుమతి 7000 విజేతలకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ టోర్నమెంట్లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో టోర్నమెంట్ను విజయవంతంగా పూర్తి చేయాలని వారన్నారు ఈ కార్యక్రమంలో మండల్ తాసిల్దారి శ్రీనివాసులు ఎంపీడీవో రెడ్డన్న మాజీ ఇండస్ట్రియల్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ శంకరపు జయరాం మాజీ జెడ్పిటిసి పెద్ద రెడ్డయ్య మండల యువ నాయకుడు మదన్మోహన్ ఆరిఫుల్ల సిద్ధగా వెంకట్రాంరెడ్డి దేవనాథరెడ్డి బషీర్ జై చంద్రారెడ్డి బాబుల్ రెడ్డి ఎర్రం రెడ్డి అంజాద్ అలీ ఖాన్ కులయప్ప మక్సూద్ ముక్తార్ అహ్మద్ షఫీ నాయక్ భాష రామాపురం లక్కిరెడ్డిపల్లి గాలివీడు వాలీబాల్ టీములు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఆటోమేషన్ కిచెన్‌లను తీర్చిదిద్దుతాం

**(మొదటి పేజీ తరువాయి)** మెనూ ప్రకారం పిల్లలకు భోజనం అందిస్తున్నారా లేదా అని అడుగుతూ అక్కడి వంటగది సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం సికే మండలంలోని పెద్ద కాంపల్లె గ్రామ రెవెన్యూ పొలాల్లో జరుగుతున్న రీ సర్వే పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. రెవెన్యూ సిబ్బంది విఆర్వో, విలేజ్ సర్వేర్లతో.. విలేజ్ మ్యాపును పరిశీలిస్తూ రోవర్ ద్వారా రీ సర్వే ప్రక్రియ ఎలా నిర్వహిస్తున్నారనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నిర్ణీత గడువులోగా రీ సర్వే పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, ఆగ్రోస్ డిఎం, ఎడిపి పర్యవేక్షక అధికారి జోయల్ విజయ్ కుమార్, సికె దిన్నె తహసిల్దార్ నాగేశ్వరరావు, సంబందిత ఇంజనీరింగ్ అధికారులు, ఆయా పాఠశాల ఉపాధ్యాయులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సామాజిక తనిఖీలో వెలుగులోకి ఆసక్తికర విషయాలు

**(మొదటి పేజీ తరువాయి)** చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులకు సామాజిక తనిఖీ బృందం సమావేశం నిర్వహించింది.సమావేశంలో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులుకు సామాజిక తనిఖీ బృందం ప్రభుత్వం కస్తూర్బా పాఠశాలకు విద్యార్థులకు ఏటా కేటాయిస్తున్న, వెచ్చిస్తున్న నిధుల గురించి సామాజిక తనిఖీ బృందం వివరించింది. అయితే రెండు రోజులుపాటు నిర్వహించిన సామాజిక తనిఖీ బృందానికి పలు ఆసక్తికరమైన విషయాలు బయటపడ్డాయి. విద్యార్థులకు ప్రతిరోజు క్రమపద్ధతిలో పెట్టాల్సిన భోజనాలను సక్రమంగా పెట్టడం లేదని,చిన్నపిల్లలను సైతం వంట పనులు చేయడానికి ఉదయం నాలుగు గంటల నుండి లేపి పనులు చేయించుకుంటారని విద్యార్థులు ఆరోపించారు.ఉదయం నిద్ర లేవగానే పాఠశాల ఆవరణం శుభ్రం చేయడం,బాత్రూములు శుభ్రం చేయడం వంటివి విద్యార్థులు సామాజిక తనిఖీ బృందానికి తెలియజేశారు.పాఠశాలలో జరిగిన సామాజిక తనిఖీల్లో వెల్లడైన విషయాలను క్షుణ్ణంగా ప్రభుత్వానికి నివేదిక పంపుతామని సామాజిక తనిఖీ ఎస్ఆర్ బీసీహెచ్ సుబ్బారావు, జిల్లా డిఆర్పీలు మల్లేష్,నాగిరెడ్డి,భగవాన్,సరితా తెలిపారు. సమావేశంలో పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి వెంకటరమణ మాట్లాడుతూ కస్తూరిబా పాఠశాలలో గతంలో అవకతవకలు జరుగుతున్నట్లు తమ దృష్టికి రావడం జరిగిందన్నారు.పాఠశాలలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.ఈ సమావేశంలో సామాజిక తనిఖీ బృందంతోపాటు ఎస్.ఓ శిల్ప,పాఠశాల సిబ్బంది విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు

## వ్యవసాయంతో పాటు ఆక్వా అభివృద్ధి



**(మొదటి పేజీ తరువాయి)**రాజంపేట మండలం పోలి చెరువులో ఐదు లక్షల చేప పిల్లలను టిడిపి శ్రేణులతో కలిసి చమర్తి జగన్ రాజు వదలడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాజంపేట టిడిపి పట్టణ మండల అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు. రూరల్ టిడిపి అధ్యక్షుడు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు. పోలి చెరువు నీటి సంఘం ప్రెసిడెంట్ నాగేశ్వర్ నాయుడు. మాజీ టిడిపి మండల అధ్యక్షుడు పొందూరు కొండయ్య నాయుడు. కమ్మ సంఘం అధ్యక్షుడు శివ నారాయణ నాయుడు. పోలి చెరువు వైస్ చైర్మన్ పెంచలయ్య. మాజీ మండలాధ్యక్షులు బాపనయ్య నాయుడు. టెక్సమో మల్లికార్జున నాయుడు. వాణిజ్య విభాగం అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు. దాసరి కళాధర్. సీతారామపురం సర్పంచ్ చైతన్య. దివాకర్ నాయుడు. చంగయ్య నాయుడు. తెలుగు యువత అధికార ప్రతినిధి పరశురాం నాయుడు. చెరువు కమిటీ సభ్యులు. మల్లికార్జున. కరీం. కొవ్వూరు మల్లికార్జున నాయుడు. టిడిపి నాయకులు రవి నాయుడు సుబ్రహ్మణ్యం నాయుడు సతీష్ రాజు. దివాకర్ నాయుడు. పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు మరియు చెరువుకు సంబంధించిన ఇరిగేషన్ అధికారులు పాల్గొనడం జరిగినది.

## తంబళ్లపల్లి లో తెలుగు తమ్ముళ్ళ "రచ్చ "

**(మొదటి పేజీ తరువాయి)**తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బ్యానర్లపై కూడా దాడులు చేసే పరిస్థితికి ఈ నియోజకవర్గంలో సొంత పార్టీ వారే దిగజారారంటే పరిస్థితి ఏంటో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. తంబళ్లపల్లి ఆధిపత్య పోరులో బలవుతున్నది కార్యకర్తలు అయితే దిగజారుతున్నది టిడిపి ప్రతిష్ట. ఎందుకంటే ఒక నియోజకవర్గంలో ఓటమి ఎదురై ఆ పార్టీ అధికారంలోకి వస్తే రాబోయే ఎన్నికల్లో నైనా విజయం సాధించేందుకు మార్గం సుగమంచేసుకోవాలి. మొత్తానికి తంబళ్లపల్లె తెలుగుతమ్ముళ్లు గెలుపు రుచిచూసే అవకాశా లను అందిపుచ్చు కుంటారోలేదో వేచి చూడాలి.

**ఆరు మండలాల్లోనూ అదే తీరు,,,**

తంబళ్లపల్లి నియోజకవర్గంలోని ఆరు మండలాలలోనూ తెలుగుతమ్ముళ్ల మధ్య ఉప్పు నిప్పుల పరిస్థితి తయారయింది. ఒకపక్క జయ చంద్రారెడ్డివర్గం మరోపక్క శంకర్ యాదవ్‌వర్గం వీరి మధ్యలో కొత్తగా పార్టీలోకి వచ్చిన వైసీపీ వర్గం మరో పక్క ఇలా కర్ణుడు చావుకి సవా లక్ష కారణాలు అన్నట్లు తంబళ్లపల్లిలో టిడిపి భవిష్యత్తుపై నీలి నీడలు కమ్ముకుంటున్నాయి. మరి ప్రతిపక్షంతో అవసరమే లేకుండా సొంత పక్షంలో కలుపుగోలు పని లేకుండా వివాదాలతో సావాసం చేస్తూ తెలుగుదేశం పార్టీకి తలనొప్పులుగా మారుతున్న నాయకులపై చర్యలు తీసుకొని తంబళ్లపల్లి టిడిపిని గాడిలో పెట్టాలని అధిష్టానానికి పలువురు తెలుగు తమ్ముళ్లు విన్నవించుకుంటున్నారు.

**అధిష్టానమా ఇటువైపు చూడు,,**

తంబళ్లపల్లిలో గత కొన్ని రోజులుగా అన్ని మండలాలలోనూ టిడిపి లో ఆదిపత్య పోరు కొనసాగుతుంటే అధిష్టానం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పట్ల తెలుగు తమ్ముళ్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తంబళ్లపల్లి ఎమ్మెల్యేగా పెద్దిరెడ్డి కుటుంబ సభ్యులు ఉండడం, ఇక్కడ గెలవాలంటే శక్తికి మించి పనిచేయాలనే అభిప్రాయాలు ఉన్న టిడిపి నాయకుల్లో మాత్రం కార్యకర్తల్లో ఉన్న ఆవేదనను, అభిప్రాయాలను పరిగణలోకి తీసుకునే సమయం సందర్భం కూడా లేనట్టుంది. ఎంతసేపు ఆధిపత్య పోరు, అణచివేత పోరు తప్ప పార్టీ భవిష్యత్తుపై ఆలోచన చేస్తున్నట్లు లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాడులు చేసు కుంటే వర్గాలలో ఎవరో ఒకరు గెలుస్తారు కానీ తంబళ్లపల్లిలో టిడిపికి మాత్రం గెలిచే అవకాశం ఉండదని, కలసికట్టుగా పనిచేసు కుంటూ, ప్రజలలో ప్రభుత్వ పథకాలను, పార్టీ సిద్ధాంతాలను తీసుకువెళ్తేనే గెలుపు అవకాశాలు ఉంటాయని పలువురు కోరుతున్నారు.

## ప్రకటన

అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలం చిన్నమండెం గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంను దేవాదాయచట్టం 30/87ప్రకారం రిజిస్ట్రేషన్ మరియు పబ్లికేషన్ చేయుటకు ఏవైనా అభ్యంతరాలు వున్న యెడల ఈ ప్రకటన వెలువడిన 7రోజుల లోపు రాయచోటిలోని అన్నమయ్య జిల్లా దేవాదాయ అధికారి గారికి తెలియజేయగలరని దేవాదాయ ఇన్స్పెక్టర్ సి శివయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

## టెన్త్‌క్లాస్ మార్క్ లిస్ట్ పోయింది

రోల్ నెంబర్:-2324116417
నా పదవ తరగతి మార్కు లిస్టు జారిపోయింది. వివరాలు:- కట్ట. వెంకట నీరజ్, తండ్రి పేరు:- కట్టా. శ్రీనివాసులు, చిన్న కొత్తపల్లి గ్రామం, ఒంటిమిట్ట మండలం, కడప జిల్లా. పాఠశాల పేరు:- హ్యాపీ కిడ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, మాధవరం1, సిద్ధవటం మండలం, కడప జిల్లా.
నా అవసర నిమిత్తమై ఒంటిమిట్ట నుంచి ఆర్టీసీ బస్సులో కడపకు వెళుతూ ఉండగా తొందరలో నా మార్కు లిస్టు సీటులో పెట్టి మర్చిపోవడం జరిగింది. ఎవరికైనా దొరికి ఉంటే నా మార్కు లిస్టును అందజేయవలసిందిగా కోరుకుంటున్నాను.
సెల్ నెంబర్:-9908809133. కు సంప్రదించవలసినదిగా కోరుచున్నాను.

# ప్రజల జీవితానికి భరోసా గ్రామీణ తపాలా జీవిత బీమా

**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం గ్రామీణ ప్రాంతాలలో నివసించే ప్రజలు ఆ సంబంధిత గ్రామాలలో పోస్ట్ ఆఫీస్‌లో సంప్రదించినట్లయితే గ్రామీణ తపాలా జీవిత బీమా అనే మంచి ఇన్సూరెన్స్ కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఇది గ్రామీణ ప్రాంత ప్రజల జీవితానికి భరోసా ఇస్తుందని దీనిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని పోస్టల్ అధికారులు కోరారు చిట్వేలి మండలం అనుంపల్లి గ్రామానికి చెందిన మాదినేని చంద్రశేఖర్ అనుంపల్లి బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ పరిధిలో జీవిత బీమా చేసుకోవడం జరిగింది ఆయన గుండె పోటుతోమరణించడం వల్ల ఆయన భార్య అయిన




మాదినేని రమణమ్మ కు 2,28,800 రూపాయలు అన్ని రకాల విచారణల అనంతరం మంజూరు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజంపేట సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ జి వెంకట ప్రసాద్ , పి ఎల్ ఐ ఆర్ పి ఎల్ ఐ డెవలప్మెంట్ ఆఫీసర్ మునాఫ్ , చిట్వేల్ మండలం సబ్ పోస్ట్ మాస్టర్ ఎస్ హరి కృష్ణ , సబ్ డివిజన్ మెయిల్ ఓవర్సీర్ సుబ్రహ్మణ్యం ,అనుంపల్లిగ్రామబ్రాంచ్‌పోస్ట్ మాస్టర్ శ్రీనివాసులు ప్రజలుపాల్గొన్నారుగ్రామ ప్రజలుఅందరి సమక్షం లో చెక్కు ఇవ్వడం జరిగింది మరియు గ్రామీణ తపాల జీవిత బీమా గ్రామీణ ప్రజల కోసం ఒక మంచి భరోసా లాంటిది మన పోస్టల్ ఇన్స్పెక్టర్ వివరించారు

# మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

**– పట్టణంలో శరవేగంగా అభివృద్ధి పనులు – మున్సిపల్ చైర్ పర్సన్ వి.మనూజా రెడ్డి వెల్లడి**

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికై ప్రత్యేక దృష్టి సారించామని మదనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ వి.మనూజ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం మున్సిపల్ సాధారణ సర్వసభ్య సమావేశం కౌన్సిల్ హాల్ నందు జరిగింది.ఇందులో భాగంగా పలువురు వార్డు కౌన్సిలర్లు తమ వార్డుల పరిధిలో నెలకొన్న సమస్యలను కౌన్సిల్ దృష్టికి తీసుకురాగా,వాటిని అధికారులు చేత సాధ్యమైన మేర పరిష్కరిస్తామన్నారు.మున్సిపల్ వైస్ చైర్మన్ జింకా వెంకటా చలపతి మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల జీవితాలతో యూనియన్ నాయకులు చెలగాటమాడుతున్నారని,కొందరు కార్మికులు విధులకు హాజరవుతున్నా, వారికి హాజరువేయడం లేదన్నారు. అదే విధంగా కార్మికులు వద్ద నుండి ప్రతినెల డబ్బులు వసూలు చేస్తున్నారని దీనిని అరికట్టాలని తెలిపారు. అనంతరం మరో వైస్ చైర్మన్ నూర్ అజాం మాట్లాడుతూ పట్టణంలో వీధి కుక్కల బెడద అధికమైందన్నారు.వయసు మీరిన వారు,పిల్లలు రోడ్లపై వెళుంటే వారిపై దాడి చేసి గాయపరుస్తు న్నాయన్నారు. కావున కుక్కలను నిర్మూలించే చర్యలు చేపట్టాలని కోరారు.దీనిపై చైర్ పర్సన్ మాట్లాడుతూ కౌన్సిల్ దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలనిసంబంధితఅధికారులను ఆదేశించారు. పట్టణంలో శరవేగంగా సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం,ఇతర అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయని,ఇందుకు ఎమ్మెల్యే పూర్తి సహకారం అందిస్తున్నారని తెలిపారు.పట్టణ ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం పనిచేస్తున్నామని ఆమె స్పష్టం చేశారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.ప్రమీలకౌన్సిలర్లు పాల్గొన్నారు.అనంతరం కౌన్సిల్ సభ్యులు అజెండా అంశాలను ఆమోదించారు.



# ఏఎంసీ, జిగురు రైతులకు అట్టల పంపిణీ




**రైల్వే కోడూరు (రూరల్) మేజర్‌న్యూస్ :** డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని అనంతరాజు పేట ఉద్యాన పరిశోధన స్థానం ఆధ్వర్యంలో రైతులకు మంగళ వారం అర్కా మైక్రోబియల్ కన్సారియం ఏఎంసీ, జిగురు అట్టలు పంపిణీ చేశారు. ఎస్సీ ఉప ప్రణాళిక పథకం అఖిల భారత సమన్వయ పథకం క్రింద 20 మంది రైల్వే కోడూరు మండలం ఓబనపల్లి గ్రామంలో రైతులకు అందించారు. ఈ సందర్భంగా శాస్త్ర వేత్తలు సందీప్ నాయక్, యోహాన్ మాట్లాడుతూ బొప్పాయి పంట తరువాత ఎకరాకు 15 నుంచి 20 చొప్పున జిగురు అట్టలు అడుగుఎత్తున పెట్టడం వల్ల రసం పీల్చే పురుగుల ఉధృతి తగ్గించవచ్చన్నారు. ఏఎంసీ జీవన ఎరువును 1 కేజీ నూరు కేజీల పశువుల ఎరువుతో కలిపి మొక్కల మొదళ్ళు లో వేయడం వల్ల మొక్కకి పోషకాలు అందుతాయన్నారు.ఈ కార్యక్రమంలో ఏడిఏ కవిత, మండల వ్యవసాయ, ఉద్యాన అధికారులు సుధాకర్, భాస్కర్, గ్రామ ఉద్యాన అధికారులు లక్ష్మి నారాయణ,సుధాకర్ వర్మ పాల్గొన్నారు.

# బ్లాక్ స్థాయిలో మహిళలకు న్యాయ విజ్ఞాన సదస్సు

**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ న్యూఢిల్లీ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా, విధాన్ సే సమాదాన్, జాతీయ మహిళా కమిషన్ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో నందలూరు మండల న్యాయ సేవా సమితి, చైర్మన్ వారి సూచనల మేరకు అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండలం, ఎంపీడీవో ఆఫీస్ నందు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్ లు అయిన ఆనంద కుమార్ మరియు సుబ్బరామయ్య మాట్లాడుతూ గృహహింస, వరకట్న వేధింపులు, మహిళల పట్ల క్రూరత్వం, లైంగిక వేధింపులు,అపహరణ, యాసిడ్ దాడి, అత్యాచారం, గ్యాంగ్ రేప్, మహిళలకు సమాన పనికి సమాన వేతనం, సమాన వేతన చట్టం ఫ్యాక్టరీల చట్టం, అనైతిక ట్రాఫిక్ చట్టం 1956, మహిళల ఫిర్యాదులను పరిష్కరించడంలో ఎన్సీడబ్ల్యు పాత్ర విధులు,మహిళలమనోవేదనలను పరిష్కరించడంలో నల్సా యొక్క పాత్ర విధులు, మానవ అక్రమ రవాణా,వన్‌స్టాప్‌సెంటర్(సఖి), లక్ష్యాలు అప్లికేషన్,



ఎమర్జెన్సీ రెస్పాన్స్ రెస్క్యూ సర్వీసెస్, వైద్య సహాయం, పోలీస్ సహాయం, మానసిక సామాజిక మద్దతు లేక కౌన్సిలింగ్, న్యాయ సహాయం లేక కౌన్సిలింగ్, షెల్టర్, స్వధార్ గ్రే (కష్ట పరిస్థితుల్లో ఉన్న మహిళ కోసం పథకం) లబ్ధిదారులు, ఆర్థిక అక్షరాస్యత నైపుణ్య అభివృద్ధి పథకాలు, ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన, బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ ఖాతా, చిన్న ఖాతా, అంతర్ నిర్మిత ప్రమాద బీమాతో కూడిన రూపే డెబిట్ కార్డ్, ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యం, బిజినెస్ కరస్పాండెంట్లు లేక బ్యాంకు మిత్రలు, కౌమార బాలికల సాధికారత కోసం రాజీవ్ గాంధీ పథకం, మహిళా కోయిర్ యోజన ప్రోగ్రాం యొక్క ప్రయోజనాలు, బేటి బచావో బేటి పడావో, లింగ అసమానత, డిజిటల్ గుడ్డి -గుడ్డ బోర్డు, ఉడాన్, లక్ష సే రుబారు, కలెక్టర్‌కి క్లాస్, బాల్ క్యాబినెట్, ప్రధానమంత్రి మాతృ వందన యోజన, ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్మెంట్ స్కీం, నేషనల్ కమిషన్ ఫర్ ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్ 7827170170-ఆపదలో ఉన్న మహిళలకు పోలీసు ఆసుపత్రులు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సైకాల జికల్ కౌన్సిలర్ల వంటి సంబంధిత అధికారుల తో లింక్ చేయడం ద్వారా రిఫరల్ ద్వారా 24-7 ఆన్లైన్ సహాయాన్ని అందించడం ప్రశంగా పెట్టుకుంది., ఉచిత న్యాయ సహాయము, నల్సా యొక్క లీగల్ ఎయిడ్ హెల్ప్ లైన్ నంబర్ 15100, ఆన్లైన్ మోడ్ ద్వారా న్యాయ సహాయదరఖాస్తుమొదలగుఅంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ ఆనంద్ కుమార్, సుబ్బరామయ్య, పుల్లంపేట తహసిల్దార్ అరవింద కిషోర్ , సబ్-ఇన్స్పెక్టర్ మోహన్ కుమార్ గౌడ్, ఎం, శ్రీధర్ రెడ్డి, ఎంపీడీవో ఆఫీస్, సుబ్బలక్ష్మి, ఎపిమ్ , ముత్తయ్య ఈఓఆర్డి, జి సుశీల్ కుమార్ఆర్ఐఎమ్మార్వో ఆఫీస్ మరియు మహిళలు, పోలీస్ సిబ్బంది కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# వీరబల్లి మండలంలో పశు ఆరోగ్య శిబిరాలు




**వీరబల్లి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండలంలోని మట్లి గ్రామం లోని ఎల్లంపల్లి మంగళవారం పశు ఆరోగ్య శిబిరమును నిర్వహించడం జరిగింది. పశుసంవర్ధక శాఖ వారి పరిధిలో ఈ శిబిరాలను మండలంలో నిర్వహించడం జరుగుతున్నది. డాక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో చేపట్టారు. ఇందులో భాగంగా రైతులకు పశువులపై వాటి జబ్బులు పట్ల ముందు జాగ్రత్తలు ఎలా తీసుకోవాలన్నది పై విషయాలుపైన అవగాహన కలిగించారు. అదేవిధంగా పశువులకు పశు వైద్య సిబ్బంది ద్వారా చికిత్సలు నిర్వహించారు. గర్భ కోస చికిత్సలు, కృత్రిమ గర్భధారణ, ఆవులు గేదెలు దూడల్లో గొర్రెలు మరియు మేకలలో నట్టల నివారణ మందులు త్రాగించడం జరిగింది. దాదాపు 250 పైగా పశువులకుచికిత్సలు1400గొర్రెలుమేకలకుమందులుతాపించడం జరిగింది. మండలంలోని పశువైద్య సిబ్బంది ఒక టీముగా వెళ్లి ఈ వైద్య శిబిరాలనునిర్వహించడమేకాకుండాపశువులకువైద్యచికిత్సలునిర్వహిస్తు న్నారు. కార్యక్రమంలోవిఎల్‌వోజయప్రకాష్, జెవిఓ రాజేంద్రన్ , ఎల్ఎస్ఏ సిద్ధమ్మ, విఏచెల్లు గణేష్ , ఎల్ఎస్ఏ ప్రియాంక వైద్య సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# ఉల్లాస్ కేంద్రాన్ని ప్రారంభించి ఎంపిడిఓ



**వీరబల్లి మేజర్‌న్యూస్ :** మండలంల,ఉల్లాస్ కేంద్రాన్ని ప్రారంభించి ఎంపిడిఓఅక్షరాస్యత పెంపుకు ఉల్లాస్ కార్యక్రమం దోహద పడుతుందని ఎంపిడిఓ నూర్జహాన్ పేర్కొన్నారు.మంగళవారం నాడు వీరబల్లి 1 ఉల్లాస్ కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడుతూ అక్షరాస్యత వల్ల మెరుగైన ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు,మోసాలకు గురికాకుండా ఉండడం,ఆరోగ్యం, పిల్లల విధ్య,పోషకాహారం పట్ల అవగాహన కలుగుతుందన్నారు.ముఖ్యంగా ఆర్థిక అక్షరాస్యత మెరుగు పడుతుందన్నారు.వాలంటరీ టీచర్లు స్వచ్ఛందన్నగా వారి పరిధిలోని 10 మందికి విద్యాభ్యాసం కలిగించాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానికి వెలుగు ఏపియం ఖాదర్ వలి,సీసీలు నాగేంద్ర,కృష్ణయ్య,వాలంటరీ టీచర్ కవిత,శిక్షకులు పాల్గొన్నారు.

# కోర్టు ఆదేశాలను వేగవంతంగా అమలు చేయండి

**– సబ్ కలెక్టర్ నదియాదేవి**

**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** కోర్టు ఆదేశాలను వేగవంతంగా అమలు చేయాలని పుల్లంపేట తాహసిల్దార్ అరవింద్ కిషోర్ ను సబ్ కలెక్టర్ వైకొమ్ నదియాదేవి ఆదేశించారు. మంగళవారం పుల్లంపేటకు వచ్చిన ఆమెను కుమారుని పల్లి గ్రామం కు చెందిన బోనం రాద తమ సమస్యను తెలియజేశారు. తమ ఇంటి నిర్మాణ స్థలాన్ని రెవిన్యూ వారు పరిష్కారం చూపిన, స్థానికంగా ఉన్న కొందరు అడ్డుకుంటున్నారని, అందుకే తాము కోర్టుకి వెళ్లి కోర్టు ద్వారా తమ సమస్యకు పరిష్కారం చూపాలని ఆదేశాలు తెచ్చుకున్నామని, కావున రెవెన్యూ వారు తమ సమస్యకు పరిష్కారం చూపాలని రాధా సబ్ కలెక్టర్కు విన్నవించారు. సమస్యను తెలుసుకున్న ఆమె వెంటనే కోర్టు ఆదేశాలను అమలు చేయాలని, రెవెన్యూ అధికారులు చట్టపకారం నడుచుకోవాలని, భూ సమస్యకు హద్దులు నిర్ణయించి బాధితులకు న్యాయం చేయాలని ఆమె ఆదేశించారు.



# ఆర్యవైశ్యుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారపూర్వకంగా నిర్వహిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపిన ఆర్యవైశ్య ప్రముఖులు, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ నారా లోకేష్‌ని ఆర్యవైశ్యుల ఇలవేల్పు వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని మానిఫెస్టో లో పెట్టాలని కోరగా ఆ నాడు లోకేష్ , చంద్రబాబు నాయుడునిఅదే విధంగా పవన్ కళ్యాణ్ ని ఒప్పించి మానిఫెస్టోలో ఈ అంశాన్ని పెట్టడం జరిగింది. మానిఫెస్టోలో పెట్టడంతోపాటు ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మ వారి ఆత్మార్పణ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం 'మాఘ శుద్ధ విదియ ' తిథి నాడు నిర్వహించాలని జీవో నెంబర్ 181ని విడుదల చేసింది ఎన్డీయే ప్రభుత్వం. ఆర్యవైశ్య ఇలవేల్పు వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నామన్నారు. మేనిఫెస్టోలో ఆర్యవైశ్యుల సంక్షేమం కోసం ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. ఆర్యవైశ్యులు స్వేచ్ఛగా వ్యాపారం చేసుకునే పరిస్థితిని ప్రభుత్వం కల్పించిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. నాడు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తున్నామని చంద్రబాబునాయుడు తెలిపారు. ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ ఆధ్వర్యంలో వివిధ ఆర్యవైశ్య సంఘాల నాయకులు శ్రీ నారా చంద్రబాబు నాయుడుని కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ ,వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ , వాసవి జాగృతి ఇంటర్నేషనల్ అధ్యక్షులు డా. తిరివీధి వేణుగోపాల్ , అవోప మహిళా విభాగం అధ్యక్షురాలు ఆరవీటి నిర్మల ,ఆర్యవైశ్య మహాసభ జనరల్ సెక్రటరీ సేగు షణ్ముఘం, విబిజి గ్రూప్ ఫౌండర్ ఎంవీబీ రాజు, ఆర్యవైశ్య సత్ర సముదాయం సెక్రటరీ గురు బ్రహ్మం , మరికొందరు ఆర్యవైశ్య నాయకులు నంద్యాల నాగేందర్, పత్తి హిమబిందు, పల్లపోతు వెంకటేశ్వర్లు పాల్గొనడం జరిగింది. ఈనెల 31వ తేదీన జరిగే ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఆర్యవైశ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ డూండి రాకేష్ పిలుపునిచ్చారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును బాధితులకు అందించిన ముక్కా వరలక్ష్మి, ,ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** ఆపదలో ఉన్న వారికి అండగా పెద్ద కొడుకుగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అందించే సహాయాన్ని ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ప్రయత్నంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వచ్చిన 50,000 రూపాయల చెక్ ను చిట్వేల్ మండలం మైలంపల్లి గ్రామానికి చెందిన చెవ్వు వెంకట్రెడ్డి కుటుంబానికి అందించిన కడప డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మరియు రైల్వేకోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి , ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ , అనంతరం గ్రామంలో పర్యటించి అక్కడ ఉన్న రోడ్ సమస్య మరియు ఇతర సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో ఎన్డీఏ కుటమి నాయుకులు, గ్రామ ప్రజలు పాల్కొన్నారు.

# రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత



**రాయచోటి రూరల్ ,మేజర్‌న్యూస్ :** రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి మణికంఠ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక బిట్స్ ఇంజనీ రింగ్ కళాశాలలో రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ట్రాఫిక్ నియమాలపై భారత ప్రభుత్వం నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంద ర్భంగా మణికంఠ మాట్లాడుతు రోడ్డు ప్రమాదాలు తగ్గాలంటే రహదారి భద్రత సూచనల ప్రకారం వాహనాలు నడిపితే ప్రమాదాలు నివారించవచ్చు న్నారు. రోడ్డు ప్రమాదాలలో 45శాతం యువత హెల్మెట్ లేకుండా డ్రైవ్ చేయడం వల్ల చనిపోతున్నారని తెలిపారు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అజయ్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు భద్రత అనేది సమిష్టి బాధ్యత అని వాహన దారులు సీట్ బెల్ట్, హెల్మెట్ వాడి ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, అతివేగం లాంటి వాటితో ప్రమాదాలకు గురయ్యే అవకాశాలుఉన్నాయన్నారు. కళాశాల కరస్పాండెంట్ భాస్కర్ మాట్లాడుతూ యువత ఆవేశం తగ్గించుకొని ఆలోచన వైపు నడవాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు టీ షర్టు టోపీలు ట్రాఫిక్‌రూల్స్‌కరపత్రాలుఅందించారు. కార్యక్రమం లోప్రిన్సిపాల్‌నాగేంద్ర,విఆర్డియెస్ సురేంద్రారెడ్డి, నెహ్రూ యువ కేంద్ర సంస్థ సభ్యులు బాలాజీ, లక్ష్మీ నారాయణ, సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన సిద్ధవటం టిడిపి నేతలు



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్ర బాబు నాయుడు ను సోమవారం రాత్రి విజయవాడ సెక్రటేరియట్ నందు ముఖ్య మంత్రిని కలిసి ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలుపరచాలని మండలంలోని మాచుపల్లి నుండి ఖాదర్ బంగ్లా బ్రిడ్జి గురించి మరియు మండలంలోని పలు గ్రామీణ గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి గురించి మండల రెవెన్యూ సమస్యల గురించి పలు అంశాల పైన ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి పై సమస్యల త్వరలోనే అమలు పరుస్తామని హామీ ఇవ్వడం జరిగిందని వారన్నారు సిద్ధవటం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి మండల క్లస్టర్ ఇంచార్జ్ దశరథ రామానాయుడు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవహర్ భాష, ఎంపీటీసీ ప్రతినిధి సిరిగిరెడ్డి శంకర్ రెడ్డి, సర్పంచ్ ప్రతినిధి ప్రతాప్ నాయుడు, తదితరులు ముఖ్యమంత్రిని కలగడం జరిగిందని వారు తెలిపారు.

## గూగూటికోనలో జరిగే మహాశివరాత్రి వేడుకలకు విచ్చేయండి

– జిల్లా కలెక్టరుకు పగడాల లక్ష్మీపతి స్వామి ఆహ్వానం

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** మండలంలోని బీరంగి పంచాయతీ, గూగూటి కోనలో వెలసిన బండెన్నస్వామి ఆలయంలో ఫిబ్రవరి 26,2025న అత్యంత వైభవంగా జరిగే మహాశివరాత్రి వేడుకలకు హాజరుకావాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరిని బండెన్నస్వామి ఆలయ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ పగడాల లక్ష్మీపతి స్వామి ఆహ్వానించారు. ఈ మేరకు మంగళవారం రాయచోటిలోని కలెక్టర్ కార్యాలయంలో ఆహ్వాన పత్రికను అందజేశారు. గూగూటి కోన విశిష్టత,అక్కడ ఏర్పాటు చేసిన 251 విగ్రహాల గురించి కలెక్టరుకి వివరించారు. ప్రతి ఏడాది ఎంతో ఘనంగా శివరాత్రి వేడుకలను నిర్వహిస్తున్నామని,అదే స్ఫూర్తితో ఈ ఏడాది ప్రతిష్టాత్మకంగా మహాశివరాత్రి వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. శివరాత్రి వేడుకలకు తనను ఆహ్వానించినందుకుజిల్లా కలెక్టర్ పగడాల లక్ష్మీపతి స్వామికి కృతజ్ఞతలు తెలిపారు. తన షెడ్యూల్ చూసుకుని వేడుకలకు తప్పక హాజరవుతానని కలెక్టర్ తెలిపారు.



## ఐఐటీ ఫలితాల్లో శ్రీ నలంద విద్యార్థుల ప్రభంజనం



**సిద్ధవటం మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక శ్రీ నలంద పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ఐటిటీ ఫలితాలలో ప్రభంజనం సృష్టించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ఇన్చార్జి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సి .బాబు తెలియజేశారు. వీరు మాట్లాడుతూ ఆల్ ఇండియా మ్యాథమెటిక్స్ అండ్ సైన్స్ ఒలింపియాడ్ వారి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి పరీక్షను జనవరి 2వ తేదీన నిర్వహించిన పరీక్ష ఫలితాలలో అత్యంత ప్రతిభ చూపి జాతీయ స్థాయికి ఎంపిక అయ్యారని వారు తెలిపారు. యం. తను శ్రీ 2వ తరగతి యన్. వెంకట కీర్తి 3వ తరగతి ఓ.నిఖిలేష్ 4వ తరగతి పి.ప్రవీణ 5వ తరగతి యన్. రేణు శ్రీ 6వ తరగతి యం. శ్రీజీత 7వ తరగతి , యన్. వెంకట సుకీర్తి ,యస్.తేజ శ్రీ ,యం. జాహ్నవి8వతరగతివీరినిపాఠశాలకరస్పాండెంట్‌బాలుగారి వెంకటసుబ్బయ్య అభినందించారు. వీరు మాట్లాడుతూ మన నలంద పాఠశాలలో గత 8 సంవత్సరాల నుండి ఐఐటి జాతీయస్థాయి ఫలితా లలో మంచి ప్రతిభ కనబరుస్తున్నారు. వీరు ఫిబ్రవరి రెండో వారంలో జరగబోయే జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో పాల్గొంటున్నారని వారు తెలిపారు. ఇంతటి ఈ ఘన విజయం సాధించుటకు పాఠశాల ఉపాధ్యాయుల యొక్క కృషి, మా విద్యార్థుల పట్టుదల, మరియు వారి తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతైనా ఉందని వీరందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోపాఠశాలఉపాధ్యాయినీఉపాధ్యాయులుశివ,వైశాలి, లక్ష్మీనారాయణమ్మ, ఎల్ ప్రమీల, కరుణ శ్రీ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ఉత్తమ ఎంఈఓకి ఘన సన్మానం



**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండల విద్యాశాఖ అధికారి అయినా జి. చక్రధర్ రాజు రిపబ్లిక్ డే వేడుకలలో జిల్లాలో ఉత్తమ మండల విద్యాశాఖ అధికారిగా ఎన్నిక కాబడి కలెక్టర్చే సన్మానించబడిన సందర్భంగా పుల్లంపేట ఎస్టియు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టియు అసోసియేట్ అధ్యక్షుడు బుదారపు నరేంద్రనాథ్ మాట్లాడుతూ మన పుల్లంపేట ఎంఈఓ చక్రధర్ రాజు జిల్లాలో ఉత్తమ ఎంఈవోగా ఎన్నిక కాబట్టడం చాలా సంతోషించదగ్గ విషయమని మునుముందు కూడా ఇంకా మంచి కార్యక్రమాలు చేపట్టి మండల విద్యాశాఖను జిల్లాలో నెంబర్ వన్‌గా తీర్చిదిద్దే దానికి కృషి చేయాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి వల్లూరు సిద్దయ్య ట్రెజరర్ మలవతు శివరాం ప్రసాద్ మండల నాయకులు మునగపాటి శ్రీనివాసులు, గౌస్, అశోక్ కుమార్, హేమలత, ప్రమీల మొదలగువారు పాల్గొన్నారు.

## మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన సంబేపల్లి తహసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి



**సంబేపల్లి,మేజర్‌న్యూస్ :** సంబేపల్లి తహసిల్దార్‌గా ఈనెల 27వతేదీ సోమవారం బాధ్యతలు స్వీకరించిన సుబ్రహ్మణ్యం రెడ్డి, మంగళవారం చిన్నమండెం మండలం, బోరెడ్డిగారి పల్లెలోని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి నివాసం నందు మంత్రివర్యులకు పూల బొకే అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సంబేపల్లి మండలంలో రెవేన్యూ సిబ్బంది భూ సమస్యలపై రీ సర్వే ద్వారా ఏర్పడిన ప్రధాన సమస్యలు మీద ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మండలంలో శాశ్వత భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేకచర్యలు చేపట్టాలన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
29 జనవరి 2025

# మండల సమావేశానికి అధికారులు డుమ్మా

## తూతూమంత్రంగా సాగిన చర్చ





వేంపల్లె, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యలతో పాటు ప్రభుత్వం అమలు చేసే పథకాలు అమలుపై జరిగే సమీక్షా సమావేశానికి కొందరు మండల స్థాయి అధికారులు డుమ్మా కొట్టారు. దీంతో ప్రజా ప్రతినిధులు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పే అధికారులు లేక పోవడంతో తూతూ మంత్రంగా మండల సమావేశం జరిగింది. స్థానిక ఎంపిడిఓ కార్యాలయం సమీపంలో ఉన్న వైఎస్ఆర్ సభా భవనంలో మండల ఉపాధ్యక్షులు రమణమ్మ, మేహరాజ్ ల ఆధ్వర్యంలో మండల సమావేశం నిర్వహించారు. వేంపల్లెలో పారిశుధ్యం అధ్వానంగా ఉందని ఎంపిటిసిలు పద్మా జయలక్ష్మి దేవి, బ్రహ్మయ్య, హబిబుల్లా, మణి గోపాల్ రెడ్డి, కటిక చంద్రశేఖర్, భారతిలు అధికారులపై మండి పడ్డారు. పాపాఘ్ని నది నుండి ప్రజలకు త్రాగునీరు అందించడంలో కూడ అధికారులు విఫలమయ్యారని సభ్యులు ఆరోపించారు. వేంపల్లెలో ఎక్కడ చూసిన మురికి నీరు రోడ్లపై ప్రవహిస్తున్నదని తెలిపారు. డ్రైనేజీ కాలువల్లో చెత్తను తొలగించే పనులు చేయక పోవడంతో పారిశుధ్యం అధ్వానం మారిందని అన్నారు. పారిశుధ్యం, తాగునీరు సరఫరాపై చర్చించేందుకు ఎంపిటిసి సభ్యులకు పంచాయతీ సిబ్బందికి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకొంటామని ఎంపిడిఓ కుళాయమ్మ చెప్పారు. మండల సమావేశంలో సమస్యలపై జరిగే చర్చలను ప్రజలకు తెలియ జేసేంది విలేకరులని అలాంటి విలేకరులను ముందస్తు సమాచారాన్ని ఎందుకు అధికారులు ఇవ్వలేదని ఎంపిడిఓను ఎంపిటిసి కటిక చంద్ర శేఖర్ ప్రశ్నించారు. 3నెలలకు ఒక్కసారి జరిగే సమావేశానికి కూడ విలేకరులకు సమాచారం ఇవ్వక పోవడం మంచి పద్ధతి కాదన్నారు. విలేకరులకు సమాచారం ఇవ్వక పోవడం ఏమిటని జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి కూడ అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. గతంలో లాగ సిబ్బంది విలేకరులకు సమాచారం ఇస్తారని అనుకొన్నానని అయితే సిబ్బందిలో సమన్వయ లోపం వలన సమాచారం ఇవ్వాలేక పోయినట్లు ఎంపిడిఓ కుళాయమ్మ సమాధానం ఇచ్చారు. ఇక నుండి ఇలాంటిది జరగకుండా విలేకరులకు సమాచారం ఇస్తానని చెప్పారు. పులివెందుల రోడ్డులోని గుట్ట సమీపంలో నిర్మించిన ఏకలయ్య కాలనీల్లో ఎక్కువ మంది యానాదులు నివాసం ఉన్నారని అలాంటి కాలనీలో త్రాగునీటి సమస్య ఉందని ఎంపిటిసి గోగుల కోండయ్య అధికారులు దృష్టికి తెచ్చారు. అలాగే ఏకలయ్య కాలనీలో వీధి లైట్లు కూడ లేవని కాబట్టి త్రాగునీటి సమస్య తీర్చడంతో పాటు వీధి లైట్లు కూడ వేయాలని కోరారు. గతంలో జరిగిన సమావేశంలో ఎన్నో సార్లు సమస్యలు అధికారుల దృష్టికి తెచ్చిన ఒక సమస్య కూడ పరిష్కారం కాలేదని పలువురు సభ్యులు చెప్పారు. సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జడ్పీటీసీ రవి కుమార్ రెడ్డి కోరారు. విధుల్లో నిర్లక్ష్యం చేయకుండా ప్రజా సేవా కోసం అధికారులు పని చేయాలని కోరారు. ఈ సమావేశంలో తహశీల్దార్ హరినాథ్ రెడ్డి, ఐసిడిఎస్ సిడిపిఓ సునీత, అగ్రికల్చర్ ఎఓ రాజేంద్ర ప్రసాద్, ఇఓపిఆర్డి మల్లికార్జున రెడ్డి, హౌసింగ్ ఏఈ యోగిశ్వరరెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎవరు అధైర్య పడవద్దు పార్టీ అండగా ఉంటుంది

## కార్యకర్తలకు భరోసా నింపిన ఎంపీ అవినాష్ రెడ్డి



పులివెందుల, మేజర్‌న్యూస్ : వైసిపి నాయకులు కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దు పార్టీ అండగా తోడుగా నిలుస్తుందని పులివెందులలోని ఎంపీ అవినాష్ రెడ్డి తన నివాసం వద్దకు వచ్చిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో మాట్లాడి అనంతరం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన చిన్నకూడాల కార్యకర్త రామకృష్ణారెడ్డి కుటుంబాన్ని పార్లమెంటు సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి పరామర్శించాడు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ కూటమి తప్పుడు హామీలు ఇచ్చి ప్రభుత్వంలోకి వచ్చిందని ఇప్పుడు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చలేక పోతున్నామని చెప్పడం సిగ్గుచేటు అని, రాష్ట్ర ప్రజలే తొందరలోనే బుద్ధి చెప్పే టైం వస్తుందని, రాష్ట్రంలో జగనన్న ఏ ఊరికి వెళ్ళినా ఏ గ్రామానికి వెళ్లిన బ్రహ్మరథం పట్టడం జరుగుతుందని రాష్ట్ర ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన జగనన్న ప్రభుత్వం మళ్లీ మన ముందుకు వచ్చే రోజులు ఉన్నాయని, వైకాపా పార్టీ నాయకులు కార్యకర్తలు ఎవరు అధిర పడవద్దు అన్ని రాష్ట్ర ప్రజలందరికీ మంచి రోజులు వచ్చే రోజులు అతి దగ్గరలోనే ఉన్నాయని, కూటమి అరాచకాలకు చరమగీతం పడేస్తామని కార్యకర్తల్లో భరోసా నింపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పులివెందుల నియోజకవర్గ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గోల్డ్ మెడల్ సాధించిన జెస్సికి ఆర్థిక సహాయం అందించిన బలిజ సంఘం నాయకులు



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ పోటీల్లో జంప్ ఛాంపియన్ షిప్ లో బంగారు పథకం సాధించిన జెస్సినీ బ్రహ్మంగారిమఠం బలిజ అన్నదాన సత్రం సంఘం నాయకులు సన్మానించి అభినందించారు. జెస్సీ జపాన్ వెళ్లేందుకు బలిజ అన్నదాన సంఘం అధ్యక్షులు శ్రీరాములు, కార్యదర్శి బొల్లు రామ మోహన్ , ఆధ్వర్యంలో పదివేల రూపాయలను వితరణగా అందజేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేపాల్ లో సాధించమంటే గొప్ప విషయం కాదని అలాగే త్వరలో జపాన్లో ప్రపంచవ్యాప్తంగా జరిగే పాల్గొని విజయం సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప కోశాధికారి రామ్మోహన్, ఆకుల కొండయ్య, గణితం గురయ్య, అంబిశెట్టి వెంకటసుబ్బయ్య, కటారి రమణ ,వీరయ్య, బాలికల ఉన్నత పాఠశాల హెచ్ ఎం నిర్మల దేవి, పిడి పుష్పలత, ఉపాధ్యాయులు లెక్కల కొండారెడ్డి, ప్రభాకర్‌లు పాల్గొన్నారు.

# ఉల్లాస్ కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి

కమలాపురం మేజర్‌న్యూస్: వయోజన విద్య ద్వారా ఉల్లాస్ కార్యక్రమము ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు. మంగళవారం కమలాపురం మండలంలోని రామచంద్రపురం గ్రామంలో అక్షరాస్యత కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కాలంలో నిరక్షరాస్యులు ఎవరు ఉండకూడదు అందరూ కనీసం తమ సొంత అవసరాలు బయట ప్రపంచాన్ని తెలుసుకోవడానికి అక్షరాస్యత నేర్చుకోవాలని ఉద్దేశంతో ప్రభుత్వము ఈ కార్యక్రమం ప్రవేశపెట్టిందని అన్నారు. చదువు రాని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అక్షరాస్యతను నేర్చుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జ్యోతి మండల్ స్పెషల్ ఆఫీసర్, ఎంఈఓ, అధికారులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసుదేవ రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# వాహనదారులు నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు

## రూరల్ సీఐ నాగభూషణ్

గోపవరం, మేజర్‌న్యూస్: వాహనాలు తోలే ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించి వాహనాలు తోలాలని రూరల్ సీఐ నాగభూషణ్ వాహనాల తనిఖీలలో పలువురికి తెలియజేశారు, మంగళవారం సాయంత్రం బద్వేల్, అట్లూరు మండల పరిధిలోని పలు ప్రధాన రహదారులలో వారు పలువురు పోలీస్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ నిర్వహించారు, అనంతరం సీఐ నాగభూషణ్ గారు మాట్లాడుతూ వాహనాలు తోనే ప్రతి ఒక్కరు అతివేగాన్ని తగ్గించి నెమ్మదిగా వాహనాలు నలిపినప్పుడే సురక్షితంగా గమ్యం చేరుకుంటారన్నారు, వాహనాలు తోలే సమయంలో మొబైల్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం వలన అనేక ప్రమాదాలకు దారితీస్తుందన్నారు, అలాగే ఆటో వారు కెపాసిటీ నుంచి ప్రయాణికులను ఎక్కించుకోవడం చట్టరీత్య నేరమన్నారు, ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ బయటికి వెళ్లే సమయంలో హెల్మెట్ ధరించి ప్రయాణం చేయడం సురక్షితమన్నారు, వాహనాలకు సంబంధించిన పత్రాలను ఎప్పటికప్పుడు సరి చేసుకుంటూ ఉండాలని పలువురు వాహనదారులకు పలు రకాల సలహాలు సూచనలు ఇచ్చారు, వాహనాలు తనిఖీలో పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతిగృహానికి యూసిఐఎల్ వితరణ

## జిల్లా కలెక్టర్‌కు రూ.20 లక్షల చెక్కును అందించిన యూసిఐఎల్ ప్రతినిధులు



వేముల, మేజర్‌న్యూస్: వేముల సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతిగృహానికి మరమత్తులు, ఆర్ఓ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసే నిమిత్తం మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరికి రూ.20 లక్షల చెక్కును యూసిఐఎల్ ప్రతినిధులు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతిగృహానికి తమ వంతు సహాయం అందించినందుకు యూసిఐఎల్ ప్రతినిధులకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూ సి ఐ ఎల్ జనరల్ మేనేజర్ ఎం ఎస్ రావు, జనరల్ మేనేజర్ (మిల్) సుమన్ సర్కార్, డి జి ఎం (అకౌంట్స్) బి. శ్రీకాంత్, చీఫ్ సూపరింటెండెంట్ విజయ్ కుమార్, సీఎస్ఆర్ హెడ్ నవీన్ కుమార్ రెడ్డి, సిఎస్ఆర్ కోఆర్డినేటర్ గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయకపోతే ఆందోళనలు చేపడుతాం:డివైఫ్ఐ




జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ :రాష్ట్ర ప్రభుత్వం ఫిలిమ్స్ పరీక్షలలో అర్హత సాధించిన పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులందరికీ ఫిజికల్ ఈవెంట్స్ లో అవకాశం కల్పించి వారికి న్యాయం చేయాలని లేని పక్షంలో నిరుద్యోగుల పక్షాన ఆందోళనలు తీవ్రతరం చేపడుతామని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా కమిటీ సభ్యులు ప్రసాద్ రాష్ట్ర కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.మంగళవారం స్థానిక ఎన్జీవో కార్యాలయం లో విలేఖరుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశాన్ని ఉద్దేశించి ప్రసాద్ మాట్లాడుతూ గత ప్రభుత్వం పోలీస్ కానిస్టేబుల్ నోటిఫికేషన్ 20 22 నవంబర్ 28న 6100 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసింది రెగ్యులర్ నోటిఫికేషన్ లేనందున అభ్యర్థులకు వయో పరిమితి పెంచాలని అనేక పోరాటాలు చేసి రెండేళ్ల సాధించుకున్నాము 20 23 జనవరి 22న ఫ్రీలిమ్స్ పరీక్షకు 4 , 59 ,182. మంది హాజరయ్యారు ప్రిలిమ్స్ పరీక్షలలో 95,208 మంది అర్హత సాధించారని ఈలోగా ఎమ్మెల్సీ ఎన్నికలు కోర్టు కేసులు ఫలితంగా గత రెండేళ్లు నుంచి ప్రభుత్వం వాయిదా వేస్తూ వచ్చారని ఇప్పుడు ఫిజికల్ ఈవెంట్స్ కు మీకు వయసు లేదు అని అభ్యర్థులను తిరస్కరించడం అన్యాయమని ఆయన విమర్శించారు రాష్ట్రంలో పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న 20వేల పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు హెూంగార్డ్ రిజర్వేషన్లు తగ్గించి నిరుద్యోగులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు అలాగే ప్రభుత్వం పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు సకాలంలో ఫిజికల్ ఈవెంట్స్ నిర్వహించకుండా నిర్లక్ష్యం చేసి తిరిగి నిరుద్యోగులనే బలి చేయడం సిగ్గుచేటు అన్నారు ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు రెగ్యులర్ గా పోస్టులు భర్తీ చేయనందుకే ప్రభుత్వం సిగ్గుపడాలి తప్ప దానికి నిరుద్యోగులను అన్యాయం చేయడం ఏమిటని వారు ప్రశ్నించారు ఇప్పటికే గత రెండు సంవత్సరాల నుంచి అనేక కష్టాలొడ్డి తిండి తినక అప్పులు చేసి ఫిజికల్ ఈవెంట్స్ కు సిద్ధం అయితే హాల్ టికెట్ తీసుకొని గ్రౌండుకు వెళితే మీకు వయసు లేదు అని తిరస్కరించడం చూస్తే పోలీస్ శాఖకు అవగాహన రహితంగా నిరుద్యోగులు పట్ల ఎంత చిన్నచూపు ఉందో అర్థం అవుతుందన్నారు తక్షణమే ప్రభుత్వం స్పందించి ఫ్రీ లిమ్స్ పరీక్షలు అర్హత సాధించిన ప్రతి ఒక్కరిని ఫిజికల్ ఈవెంట్స్ కు అనుమతించాలని వారు కోరారు లేనిపక్షంలో డివైఎఫ్ఐ యువజన సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని వారు హెచ్చరించారు ఫిజికల్ ఈవెంట్స్ లో భాగంగా 1600 మీటర్లు పరుగు చేసే సమయంలో ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ముగ్గురు చనిపోయారని వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. సమావేశంలో పట్టణ సహాయ కార్యదర్శి మహేష్ యాదవ్,నాయకులు సురేంద్ర రెడ్డి,సాయి పాల్గొన్నారు.

## పాలా శాఖ పోస్ట్ మాన్ సమస్యలు సాధనకు కృషి చేస్తా

### యూనియన్ లీడర్ సంధాని



జమ్మలమడుగు రూరల్, మేజర్‌న్యూస్: తపాల శాఖ ఢిల్లీ స్పెషల్ రిక్రూట్మెంట్లో భాగంగా ఎన్నికైన నూతన పోస్ట్ మాన్‌ల సమస్యలు తీర్చడంలో ముందు ఉంటానని బి ఎం యస్ యూనియన్ లీడర్ సంధాని పత్రిక ముఖంగా తెలియజేశారు. కార్యక్రమం లో భాగంగా బీట్ సమస్యలు, బీట్ కుదింపు, సమస్యల పైకృషి చేస్తానని తెలియ జేశారు.సమస్యలు ఎదురైనా వెంటనే తన దృష్టికి తీసుకు రావాలని ఉన్నత అధికారులతో మాట్లాడి సమస్య సాధనకు కృషి వెంటనే కృషి చేస్తానని తెలియ జేశారు.కార్యక్రమంలో బిఎంయస్ నాయకులు ఎన్ కె పాల్, రాజ్వీర్ పాల్గొన్నారు.

## బేడ (బుడ్గ) జంగం కులానికి ఎస్సీ సర్టిఫికెట్ ఇవ్వాలి

కమలాపురం మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగం ప్రకారం పస్టు షెడ్యూలు కులాలు 59.09 నెంబరులో బేడ (బుడ్గ) జంగం ఎస్సీ కులానికి చెందిన వారే అని ఎస్సీ సర్టిఫికెట్ మంజూరు చేయాలని ఏపీ రాష్ట్ర బేడ(బుర్గ) జంగం ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వనం నాగేశ్వరరావు ఆదివారం ప్రకటనలో తెలిపారు. కమలాపురం మండలంలోని కె. అప్పాయపల్లె క్రాస్ రోడ్డులో నివసించే పానేటి శివలింగం తండ్రి జమ్మిచెట్టి బేడ(బుడ్గ) జంగం వారని, ఆ కుటుంబం తెలంగాణ రాష్ట్రం నుంచి మైగ్రేషన్ అయి చాలా ఏళ్లుగా కె.అప్పాయపల్లె క్రాస్ రోడ్డులో నివసిస్తున్నారన్నారు. వారికి రాజ్యాంగపరంగా ఎస్సీలుగా హక్కు ఉందన్నారు. 1950, 56, 66, 76లో రాజ్యాంగ సవరణ జరిగిందన్నారు. ఏపీలో బేడ(బుడ్డ) జంగం నాటి నుంచి నేటి వరకు ఎస్సీగానే ఉన్నారన్నారు. రాజ్యాంగం ప్రకారం 1977 డిసెంబరు 15వ తేదిన 838 జీవో ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వస్తున్న సంక్షేమ పథకాలు, ఉద్యోగ నియమాకాలకు హక్కు ఉందని వాటిని పొందుతుందన్నారు. బేడ (బుడ్గ )జంగం కు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నుంచి రావలసిన పథకాలు వీరికి అందడం లేదు కావున అధికారులు గమనించి పానేటి శివలింగల కుటుంబాన్ని ఎస్సీ కుల సర్టిఫికెట్ ఇవ్వవలసిందిగా కోరుచున్నామన్నారు.

## గాయపడిన శరత్ కుమార్ చికిత్స పొందుతూ మృతి

గోపవరం, మేజర్‌న్యూస్ : గత రెండు రోజుల క్రితం నెల్లూరు రోడ్డులోని మడకలవారిపల్లె సుదర్శన ఆశ్రమం వద్ద జరిగిన బస్సు. స్కూటర్ ప్రమాదం శ్రీనివాసపురం వద్ద పెట్రోల్ బంకులో పనిచేస్తూ ప్రమాదంలో గాయపడిన స్కూటర్ పైన వస్తున్న బద్వేలు శరత్‌కుమార్ తిరుపతి రుయా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి పొందినట్లు సమాచారం మృతుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో ప్రమాదానికి కారణమైన కడప డిపోకు చెందిన హయ్యర్ బస్సు యాజమాన్యంతో ప్రమాదానికి గురైన యువకునికి మెరుగైన వైద్యం కొరకు సంప్రదింపులు జరుపగా ఇప్పటివరకు స్పందించకపోవడం తో యువకుడు మృతి చెందినట్లు బంధువుల ఆరోపణ. బస్సు యాజమాన్యం మానవతా దృక్పథంతో మెరుగైన చికిత్స కొరకు కొంత మేర అయినా ఆర్థిక సహాయం అందించగలరేమో అని పలుమార్లు పెద్దమనుషుల ద్వారా సంప్రదించగా తాము చేసేది ఏమీ లేదంటూ చేతులెత్తేసిన యాజమాన్యం. ఈ ఘటనలో మానవత్వం కోల్పోయి ప్రవర్తించిన యాజమాన్యంతో బద్వేలు ఆర్టీసీ డిపో వారు చేసిన ప్రయత్నంలో కూడా ఫలితం లేకుండా పోయింది.బాధితుల అభ్యర్థనకు ఇప్పటి వరకు స్పందించని బస్సు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని మృతుని బంధువులు కోరుతున్నారు.

## సీఎం చంద్రబాబుకు లేఖ

### టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూమిరెడ్డి సాయి శ్రీనివాస్ రెడ్డి



కడప, మేజర్‌న్యూస్: విద్యార్థుల ఆత్మహత్యలపై టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూమిరెడ్డి సాయిశ్రీనివాస్ రెడ్డి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి లేఖ రాశారు. ఆంధ్రప్రదేశ్‌లో కార్పొరేట్ కళాశాలల్లో చదువుతున్న ఇంటర్మీడియట్ విద్యార్థుల పై బలవంతపు ఫీజుల వసూళ్లు, మరియు ఫీజు కట్టని విద్యార్థుల పట్ల యాజమాన్యం తో పాటు సిబ్బంది అనుసరిస్తున్న విధ్వంసకరమైన మాటలు, దారుణ దూషణల నేపథ్యంలో విద్యార్థులు ఆత్మహత్య లకు పాల్పడేలా ప్రేరేపిస్తున్నాయని సాయిశ్రీనివాస్ రెడ్డి ముఖ్యమంత్రికి రాసిన లేఖలో పెరదకొన్నారు. విద్యార్థుల ఆత్మహత్యలు మరియు వాటి నివారణ కోసం చక్రపాణి నాయకత్వంలో ఒక కమిటీను 2017 లో ఏర్పాటు చేశారని ఈ కమిటీ ప్రాముఖ్యమైన నివేదికలను సమర్పించినప్పటికీ, వాటిని అమలు చేసే శాసనబద్ధమైన చట్టంగా సవరించబడకపోవడంతో చక్రపాణి కమిటీ నివేదికలను అధికారికంగా అమలులోకి తీసుకురాలేదని ఇప్పుడు ఆ నివేదికకు చట్టబద్దత కల్పించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ని కోరారు.విద్యార్థుల ఆత్మహత్య లను నివారించే చర్యలు తీసుకోగలని ఆశిస్తున్నానంటూ ఆ లేఖ లో పేర్కొన్నారు.

## చెన్నుపల్లి గ్రామ పొలాలను పరిశీలించిన బద్వేల్ ఆర్‌డీఓ



కలసపాడు, మేజర్‌న్యూస్: కలసపాడు మండలంలోని చెన్నుపల్లి గ్రామ దళితులకు పట్టాలు, పాసుబుక్కులు ఇచ్చి ఉన్నారని వారికి వెంటనే సబ్ డివిజన్ జరిపి హద్దులు చూపించమని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్‌ను కలిసి చెన్నుపల్లి దళితులకు న్యాయం జరిపించమని నేషనల్ హ్యూమన్ రైట్స్ మరియు అంబేద్కర్ సేన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్యాల ప్రసాద్ రావు వినతి పత్రం సమర్పించడం ద్వారా. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం మంగళవారం బద్వేల్ రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ చెన్నుపల్లి గ్రామ పొలాలను పరిశీలించి దీర్ఘ కాలం గా ఉన్న సబ్ డివిజన్ సమస్యను వెంటనే పరిశీలించి దళితులకు సబ్ డివిజన్ జరిపించి హద్దులు చూపించమని ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు ఈ సమస్యను బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త రితీష్ కుమార్ రెడ్డి దృష్టికి కలసపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రంతు తీసుకొని పోయి ఆర్డిఓ ను చెప్పి న్యాయం చేయమని కోరడం జరిగింది.. దీంతో వెంటనే చర్యలు తీసుకోవాలని కార్యక్రమంలో భాగంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ మరియు అంబేద్కర్ సేన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్యాల ప్రసాద్ రావు. బద్వేల్ రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ కలసపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రంతు . కలసపాడు మండలం తాసిల్దార్ మధురవాణి . మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సింధుజ. మండల డిప్యూటీ తాసిల్దార్ మోహన్ రాజ్. మండల సర్వేయర్ గ్రామ విలేజ్ సర్వే. చెన్నుపల్లి దళితులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## త్రాగునీటి పథకాన్ని పరిశీలించిన ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ





బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : బ్రహ్మంగారిమఠం లోని బహుళ గ్రామీణ త్రాగునీటి పథకంను పరిశీలించిన జిల్లా ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఏడుకొండలు, జిల్లా జడ్పీ సీఈవో ఓబులమ్మ అనంతరం మండల పరిషత్ ఆఫీసును పరిశీలించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో నీటి సమస్య లేకుండా చూడాలని డ్రైనేజీ అలాగే ముఖ్యమంత్రి ఇంటింటికి కుళాయి ముందస్తుగా పరిశీలించామన్నారు. వేసవికాలంలో నీటి సమస్య లేకుండా చూడాలని జాగ్రత్త పడాలి అన్నారు. అంతకుముందే జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారిని మంగళవారం దర్శించుకున్నారు వీరికి మఠం యాజమాన్యం ప్రత్యేక స్వాగతం పలికి తీర్థప్రసాదలు అందజేశారు. అనంతరం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఎనిమిదో తరం మనవడు శ్రీ వెంకటాద్రి స్వాముల వారితో మాట్లాడి శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి కాలజ్ఞానం జీవిత చరిత్రల గురించి అడిగి తెలుసుకున్నారు .

అనంతరం వారికి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి నూతన సంవత్సరం క్యాలెండర్లను అందజేశారు. వీరి వెంట డిఈలు శివ రుద్ర గౌడ్, కిరణ్,ఎంపీడీవో వెంగముని రెడ్డి , ఈఓ పి ఆర్ రంగయ్య, మేనేజర్ ఈశ్వర చారి, ఏఓ మల్లికార్జున,ఏఈ వెంకటేష్, కాంట్రాక్టర్ చిలమల నారాయణ, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు తదితరులు ఉన్నారు.

# సాధికారిక సర్వేలో మార్పులు చేయాలి



**వేంపల్లి, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మంజూరు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలన్న లబ్ధిదారులకు చంద్రన్న సాధికారిక సర్వే ఇబ్బందిగా ఉందని కడప జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు ప్రసాదరావు ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. 2016 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం ఇంటింటికి సర్వే జరిపి కుటుంబ సభ్యులకు ఐడి నెంబర్లు కేటాయించారని అయితే ఆ తర్వాత కాలంలో ఆ కుటుంబంలోని సభ్యులు పెళ్లిళ్లు చేసుకొని వేర్వేరు ప్రాంతాల్లో కాపురాలు ఉంటున్నారని అన్నారు. కేటాయించారని ఉమ్మడి కుటుంబంలో వారి ఆధార్ నెంబర్లు అనుగుణంగా సర్వేలో వివిధ ఐడిలు కేటాయించారని అయితే ఇంటి పెద్ద ఆధార్ నెంబర్ కిందనే సభ్యులందరూ ఉండడంతో ఇంటి యజమానికి ఏ పథకము వర్తించకుండా పోతున్నదని ఇంటిలో పిల్లలు పెళ్లి చేసుకొని వేరు కాపురం ఉంటున్న వారి ఆదాయం ఇంటి యజమానికి చూపుతుండడంతో ఆ యజమాని ప్రభుత్వ పథకానికి అర్హత లేకుండా పోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలు వెళ్లిపోయిన తర్వాత రేషన్ కార్డులో భార్యా భర్త ఇద్దరే ఉన్నా పథకానికి అప్లై చేసుకున్నప్పుడు సాధికారక సర్వేలోని కుటుంబ సభ్యుల ఆదాయం చూపుతుండడంతో వారి దరఖాస్తులను ఆమోదించకుండా వెనక్కి పంపుతున్నారని తెలిపారు. అందువల్ల సాధికారిక సర్వేలో ఉన్న ఇతర కుటుంబ సభ్యుల పేర్లను తొలగించడానికి ప్రభుత్వం అవకాశం ఇవ్వాల్సిందిగా ఎంతోమంది కోరుకుంటున్నారని ఇదే విషయమై జిల్లా అధికారులతో మాట్లాడితే ప్రభుత్వం అనుమతి ఇవ్వనిదే ఏమి చేయలేమని చెబుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దీనిపై తగు చర్యలు తీసుకొని అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు మంజూరు అయ్యేలా చూడాలని సాధికారక సర్వేలోని ఇతర కుటుంబ సభ్యుల వివరాలు తొలగించడానికి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# సూపర్ సిక్స్ - సూపర్ ఫ్లాప్

### కాంగ్రెస్ పార్టీ నాయకులు వేలూరు శ్రీనివాసరెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్:** రాష్ట్రం రూ.14 లక్షల కోట్ల అప్పుల్లో ఉందని చెప్పింది మీరే. కూటమిని గెలిపిస్తే 100 రోజుల్లో గాడిన పెడతామన్నది మీరే తీరా గెలిచాక హామీలపై మడతపేచీ పెట్టడం ఎంతవరకు సమంజసమని కాంగ్రెస్ పార్టీ నాయకులు వేలూరు శ్రీనివాసరెడ్డి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా వారు పత్రికాముఖంగా మాట్లాడుతూ రాష్ట్రం అప్పుల్లో ఉందనిసాకులు వెతకడం మాని, పథకాల అమలుపై దృష్టి పెట్టండి. రాష్ట్ర దీనస్థితిపై ప్రధాని మోడీని పట్టుబట్టండి. పథకాలకు కావాల్సిన నిధులు ఇవ్వాలని అడగండి గతంలో ఆర్థిక అరాచకంపై ఉన్నతస్థాయి దర్యాప్తు జరిపించండి తెలిపారు.

# రైతు ఆత్మహత్యలపై విచారణ చేపట్టిన ఆర్డీవో



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** మండలంలోని ఆయా గ్రామాల్లో ఇటీవల అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకోవడంతో వారి ఆర్థిక పరిస్థితిపైన పులివెందుల ఆర్డీవో చిన్నయ్య విచారణ చేపట్టారు. మండలంలోని అలవలపాడు గ్రామానికి చెందిన ఎద్దుల సాంబశివరెడ్డి, రామిరెడ్డిపల్లిలో శ్రీనువాసులు రెడ్డి, వేంపల్లెలోని క్రిష్టియన్ కాలనీలో గూడూరు ఆశీర్వాదం అనే రైతులు ఇటీవల అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఆయా గ్రామాలకు పులివెందుల ఆర్డీవో చిన్నయ్య, తాహసిల్దారు హరినాథ్ రెడ్డిలు వెళ్లి రైతు కుటుంబ సభ్యులతో, గ్రామస్తులతో మాట్లాడినారు. అలాగే ఆర్థిక పరిస్థితులపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లోకేష్, విఆర్ఓ డి. ఓబయ్య, టిడిపి నేతలు జగన్నాథరెడ్డి, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

# మార్చిలో పిఠాపురం లో జరిగే జనసేన ప్లీనరికి జనసైకులు కదలి రావాలి

### డాక్టర్ దాసరి రవిశంకర్



**వేంపల్లి, మేజర్‌న్యూస్:** కడప విమానాశ్రయంలో జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త వెల్లటూరు శ్రీనివాసరాజును మంగళవారం ఆ పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత డా. దాసరి రవిశంకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమస్యలే కాకుండా, మార్చి 12,13,14, తేదీల్లో మూడు రోజుల పాటు పీఠాపురంలో జరుగు ప్లీనరీ సమావేశాల గురించి కూడా చర్చించారు. అధిష్టానం ఆదేశాల మేరకు అందరూ పని చేయాలని హితవు పలికారు. ప్లీనరీకి సంబం దించి కార్యకర్తలు, అభిమానులను భారీగా సమీకరించేందుకు కృషి చేయాలని కోరారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కారమే ధ్యేయం

### గ్రీవెన్స్ కార్యక్రమంలో మంత్రి ఎమ్మెల్సీ



పులివెందుల, మేజర్‌న్యూస్ : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి వినతులు రెండవ రోజు మంగళవారం మంగళగిరి జాతీయ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్, ప్రజా వేదిక కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి సంజీవరెడ్డి సవితతో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి వినతులు స్వీకరించామని తెలిపారు. జిల్లా కేంద్రంతోపాటు అన్ని మండల కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాలు, డివిజన్ స్థాయిలో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా ప్రజా ఫిర్యాదుల వేదికగా నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శుల కార్యవర్గం ఎన్నిక



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: పోరుమామిళ్ల మండల కేంద్రమైన శ్రీ శక్తి భవనంలో ఎంపీడీవో రమణారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులు తమ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా పోరుమామిళ్ల ఈవో రవిశంకర్ రెడ్డి, కొత్రపాటి పల్లె కార్యదర్శి ఆర్ సి ఓబులేసులను ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా గంప వెంకటసుబ్బయ్య, ప్రధాన కార్యదర్శిగా నేతాజీ సుందర్ సుకుమార్, గౌరవ సలహాదారుగా రాజీవ్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా నారాయణ బాబు, కే రవి కిషోర్, మహిళా అధ్యక్షురాలుగా వెంకటలక్ష్మి, సరిత, కార్యదర్శులుగా అశోక్ కుమార్ రెడ్డి, శ్రవణ్ కుమార్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ధ్యానంతో మానసిక భావోద్వేగ వికాసాలు

### వైవీయూ వీసీ ఆచార్య కృష్ణారెడ్డి



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** మానసిక భావోద్వేగ వికాసానికి దోహదపడేందుకు ధ్యానం టానిక్ లా పనిచేస్తుందని వైవీయూ వీసీ ఆచార్య కె.కృష్ణారెడ్డి అన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం సైన్స్ బ్లాక్ లోని సెమినార్ హాల్‌లో విశాఖపట్నంలోని దివ్య బాబాజీ సుషుమ్న యోగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ధ్యానం పై శిక్షణ తరగతులు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆచార్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ మన మనస్సు ఆందోళన నుంచి విముక్తి పొంది ప్రశాంతతను ఇవ్వడంలో ధ్యానం సహకరిస్తుందన్నారు. ప్రిన్సిపల్ ఆచార్య ఎస్. రఘునాథ రెడ్డి మాట్లాడుతూ ఏకాగ్రతను పెంపొందించడానికి, ఒత్తిడిని నియంత్రించడానికి ధ్యానం ఉపయోగపడుతుందన్నారు. కులసచివులు ఆచార్య పి పద్మ మాట్లాడుతూ ఏకాగ్రత, అవగాహన స్పష్టత, సమాచార అభివృద్ధి, మానసిక నైపుణ్యాలు ధ్యానం వల్ల వృద్ధి చెందుతాయన్నారు. విశాఖపట్నంలోని దివ్య బాబాజీ సుషుమ్న యోగా ఫౌండేషన్ కార్యదర్శి ఆర్.శిరీష మాట్లాడుతూ ధ్యానం ద్వారా కలిగే ప్రయోజనాలు వివరించారు. సుషుమ్నా క్రియ అనేది 4 రకాల ధ్యానాల కలయిక అని వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్‌లు, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆసుపత్రి అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తా

### ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్లలోని 50 పడకల ఆస్పత్రి అభివృద్ధి సలహా సంఘం సమావేశంలో బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా పాల్గొన్నారు.. ఈ సమావేశంలో డెవలప్మెంట్ కు సంబంధించిన రికార్డులను ఎమ్మెల్యే పరిశీలించడం జరిగింది. అధికారులు పొంతనలేని సమాధానాలు చెప్పడంతో ఆమె అసంతృప్తి చెంది త్వరలో మరొకసారి సమావేశాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఆసుపత్రిలో ప్రతి ఒక్కరు బాధ్యతగా పనిచేసే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆమె తెలిపారు. వైద్యుల కొరత, సిబ్బంది కొరత ఉన్న విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగింది. ఆస్పత్రికి వచ్చిన రోగులతో ఎమ్మెల్యే ముచ్చటించారు. అనంతరం మెడికల్ స్టోర్‌కు వెళ్లి మందులను పరిశీలించారు. రోగులకు మందులు ఇచ్చేటప్పుడు జాగ్రత్త వహించాలన్నారు. కాలం చెల్లిన మందులు ఉంటే వాటిని రోగులకు ఇవ్వరాదని సిబ్బందికి సూచించారు. వైద్యులు మరియు సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి ముత్యాల ప్రసాద్, మండల ఉపాధ్యక్షులు సీఎం భాష, చెన్ను రాజశేఖర్ రంగసముద్రం టేకూరుపేట పంచాయతీ సర్పంచులు చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, రమణారెడ్డి హాస్పిటల్ సూపరింటెంట్ నాగేంద్ర డాక్టర్ మృదుల, ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీ సభ్యులు చిత్తా గిరిప్రణీత్ రెడ్డి వైద్యులు మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# పెన్షన్ దారులను పరిశీలించిన వైద్యులు

ముద్దనూరు మేజర్‌న్యూస్: ముద్దనూరు మండలంలోని గ్రామాలలో హెల్త్ పెన్షన్లను పొందుతున్న పెన్షన్ దారులను మంగళవారం వైద్యులు పరిశీలించడం జరిగింది. కడప నుంచి వచ్చిన ఇరువురు డాక్టర్లు, వీరితోపాటు ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రీకాంత్ లు కలిసి ముద్దనూరు మండలంలోని ఆయా గ్రామాలలో పెన్షన్లు పొందుతున్న పెన్షన్ దారుల ఇళ్ల వద్దకు వెళ్లి పరిశీలించడం జరిగిందని ముద్దనూరు ఈవోపీఆర్డి వీరభద్రుడు తెలిపారు. ఈ మేరకు ముద్ద నూరు మండలంలోని శెట్టి వారి పల్లి గ్రామపంచాయతీలో ఐదు మంది పెన్షన్ దారులు, యామవరం గ్రామపంచాయతీలో ముగ్గురు పెన్షన్ దారులు, కే తిమ్మాపురం గ్రామపంచాయతీలో నలుగురు పెన్షన్ దారులు, ముద్దనూరు గ్రామపంచాయతీలో నలుగురు పెన్షన్ దారులు మొత్తం 16 మంది హెల్త్ పెన్షన్ దారులు ఉన్నట్లు తెలిపారు. ఆయా గ్రామపంచాయతీలలోని గ్రామాలకు డాక్టర్లు వెళ్లి పెన్షన్ దారులను పరిశీలించడం జరిగిందని ఈవోపీఆర్డి వీరభద్రుడు వివరించారు. ఈ కార్యక్రమంలో ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మండల ఆరోగ్య విస్తరణాధికారి శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నట్లు ఈవోపీఆర్డి వివరించారు.

# పోలీస్ స్టేషన్ ముందు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న గంగాధర్





పులివెందుల క్రైమ్, మేజర్‌న్యూస్: పులివెందుల మండలం గ్రామానికి చెందిన గంగాధర్ అనే వ్యక్తి పులివెందుల పోలీసులు ఇబ్బం ది పెడుతున్నారని స్టేషన్ ముందు పురుగుల మందు తాగగా పులి వెందుల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన అక్కడ గంగాధర్ మృతి చెం దడం జరిగినది. గంగాధర్ పోలీస్ స్టేషన్ ముందు పురుగుల మందు తాగే మృతి చెందడానికి గల కారణాలను ప్రింట్ మీడియా ప్రతినిధులు అర్బన్ సీఐ నరసింహులును వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ గంగాధర అనే వ్యక్తి వారి గ్రామానికి చెందిన వేరే గంగాధర్ భార్యతో అక్రమ సంబంధం పెట్టుకోవడం జరిగినదని పలుమార్లు పెద్దల సమక్షంలో పంచాయతీ జరిగిన మృతి చెందిన గంగాధరు అక్రమ సంబంధం పెట్టుకున్న గంగాధర్ ఏదో అన్నాడని దాన్ని మన సులో పెట్టుకొని మృతి చెందిన గంగాధర్ అక్రమ సంబంధం కలిగిన గంగాధర్‌పై దాడి చేయగా దాడిలో గాయపడిన గంగాధర్ పులివెందుల అర్బన్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా పురుగుల మందు తా గి మ్రుతి చెందిన గంగాధర పై అట్టెంటు మర్డర్ కింద కేసు నమోదు చేయడం జరిగినదని సిఐ తెలిపారు. కేసు నమోదు చేసిన కారణంగా దాడి చేసిన గంగాధర్ కోసం గాలింపు చర్యలు చేపడుతుండగా ఆయన గ్రామం నుండి గాని పరిసర ప్రాంతాల నుండి దొరకకుండా అప్‌స్టాండ్ అవడం జరిగినదని. మంగళవారం పురుగుల మందు డబ్బా తీసుకొని వచ్చి స్టేషన్ ముందు తాగారని ఆయనను ప్రభుత్వ ప్రాంతీయ హాస్పిటల్ నందు ఉన్నారని వివరించారు. హాస్పిటల్ నందు వైద్య పరీక్షలు నిర్వహిస్తుండగా గంగాధర్ మృతి చెందాడు అని తెలిపారు.

# ఇచ్చిన హామీలను నెరవేర్చలేని రాష్ట్ర ద్రోహి చంద్రబాబు

## జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి



లింగాల మేజర్‌న్యూస్ : ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చలేని ద్రోహి చంద్రబాబు నాయుడు అని, ఇచ్చిన హామీలను నెరవేర్చిన ధీరుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని, కూటమి ప్రభుత్వం 8 నెలలోనే కృంగిపోయిందని ఎంపీ అవినాష్ రెడ్డి అన్నారు. మంగళవారం లింగాల మండలం చిన్న కుడాల గ్రామంలో కడప ఎంపీ అవినాష్ రెడ్డి కూటమి ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగాఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వస్తే బాబుసురిటీ భవిష్యత్తు గ్యారంటీ అంటూ సూపర్ సిక్స్ పథకాలు అంటూ ప్రజలు నమ్మించి మోసం చేశారన్నారు. ఎన్నికలకు ముందు ఎన్నో పథకాలు పెట్ట ఆ పథకాలు నెరవేర్చలేని ప్రభుత్వం కూటమి ప్రభుత్వమన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారికి ఏడాదికి 18000 రూపాయలు ఇస్తానని చెప్పడం జరిగిందన్నారు. ఇంతవరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేని ప్రభుత్వం కోటం ప్రభుత్వం అన్నారు. ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మబడి వస్తుందని ఎన్నికలకు ముందు చెప్పిన బాబు ఇప్పుడు ఎందుకు ఇవ్వలేకపోతున్నారని ఆయన ప్రశ్నించారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ పై చంద్రబాబు నాయుడు ఏ పథకము చేయలేము అని స్పష్టం చేయడం జరిగిందన్నారు. 2019లో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చేటప్పుడు చంద్రబాబు నాయుడు చేసిన అప్పు 5 లక్షల కోట్లు అప్పు ఉంది అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రమాణం స్వీకారం చేసే నాటికి కేవలం 100 కోట్లు బడ్జెట్లో మాత్రమే అయినా జగన్మోహన్ రెడ్డి చెప్పిన హామీలన్నీ కోవిడ్ టైంలో కూడా సాకులు చెప్పకుండా ప్రజలకు చెప్పిన హామీలు నెరవేర్చారన్నారు. అలాగే తాతిరెడ్డిపల్లి, కోమన్నోతల, ఎగువపల్లి, దిగువపల్లి, మురారి చింతల, గుణగణపల్లి, ఈ కొండవార గ్రామాలన్నీ నీటి కోసము తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ ప్రాంత రైతులు ఎక్కువ అరటి సాగు చేసేవారు ఆ రైతులకు ఈ టైంలోనే నీరు తోటలకు ఎక్కువ అవసరం ఈ టైంలో నీరు విడువక పోతే బోర్లు అడగండి పోయే ప్రమాదం ఉందని ఆయన అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విచ్చలవిడిగా జూదాలు ఎక్కువైపోయి దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. రైతులకు సంబంధించిన ట్రాన్స్ఫార్మర్ పగులగొట్టి కాయలు కూడా దొంగలించే పరిస్థితికి దొంగలు చేరుకున్నారన్నారు. అధికార పార్టీ నాయకులు జూదలాడిస్తూ లక్షల రూపాయలు సంపాదిస్తున్నారన్నారు. జూదంలో డబ్బులు పోగొట్టుకొని దొంగతనాలకు పాల్పడుతున్నారన్నారు. టిడిపి అధికారం వచ్చింది కేవలం ముగ్గురాయి దొంగతనం చేయడానికి, జూదాల ఆడించుకోవడానికి వైకాపా నాయకులు పోయిన దౌర్జన్యాలు చేయడానికి ప్రభుత్వం వచ్చినట్టుందన్నారు. సింహాద్రిపురంలో కేవలం ఐదు శాతం పనులు మాత్రమే పాఠశాలలో మిగిలిపోతే వాటిని కూడా వేసేందుకు ఎనిమిది మాసాలు పట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో బాబు రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి,రమేష్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, దామోదర్ రెడ్డి,తదితరు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# పొడదుర్తిలో పశు ఆరోగ్య శిబిరం

## పాడి రైతులు పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి : పశువైద్యాధికారి డాక్టర్ ఎం శివజ్యోతి

కమలాపురం మేజర్‌న్యూస్ : పశు వైద్య శిబిరాలతో పశువుల ఆరోగ్యం మెరుగుపడుతుందని పెద్ద చెప్పలి పశువైద్యశాల డాక్టర్ శివజ్యోతి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని పొడదుర్తి గ్రామం నందు, నిర్వహించిన పశువైద్య శిబిరానికి విశేష స్పందన లభించినది. ఈ కార్యక్రమం నందు లేగదూడల సంరక్షణ గురించి మరియు శీతాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించడం జరిగినది. ఈ శిబిరం నందు 51 సాధారణ చికిత్సలు, 16 గర్భ సంబంధ చికిత్సలు, 18 చూడి నిర్ధారణ పరీక్షలు, 39 లేగదూడలకు 23 గేదెలకు ఏలికపాముల మందులు మరియు 28 గొర్రెలకు మేకలకు నట్టల నివారణ మందులు త్రాపించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు డాక్టర్ ఎం శివజ్యోతి, రుక్సాన, కీర్తన




,సుధాకర్, మౌనిక మరియు సుబ్బరాయుడు పాల్గొన్నారు.

# పరిసరాలు శుభ్రంగా ఉండేలా సమిష్టిగా కృషి చేయండి

## ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి



కమలాపురం, మేజర్‌న్యూస్ : మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజాప్రతినిధులు అధికారులు అందరూ పరిసరాలను శుభ్రంగా ఉండేలా ప్రజలను చైతన్యవంతలను చేసి పరిసరాలనుశుభ్రంగా ఉండేటట్లు అందరూ సమిష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలోని సభా భవనంలో మండల సర్వసభ్య సమావేశంలో మండల అధ్యక్షురాలు గండి భారతి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొని వ్యవసాయ,, హౌసింగ్, ఉపాధి, ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్, ఇరిగేషన్, ఆరోగ్య, విద్య, రెవిన్యూ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్ని శాఖల అధికారుల తోటి వారి యొక్క శాఖల పట్ల జరుగుతున్నటువంటి విషయాలను అడిగి తెలుసుకుని సూచనలను ఆదేశించారు. అధికారులందరూ కూడా ప్రజల అభివృద్ధికి అవసరమైనటువంటి పనులకు తమ యొక్క సహాయ సహకారాలు అందించాలని కోరారు. మండల అభివృద్ధికి అధికారులు కృషి చేసి కమలాపురం నియోజకవర్గం ఆదర్శవంతమైనటువంటి నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జ్యోతి, జెడ్ పి టి సి సుమిత్రా రాజశేఖర్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్, తాసిల్దార్ శివరాంరెడ్డి, ఉపఎంపీపీ చెన్నకేశవరెడ్డి సీనియర్ నాయకులు రాఘవరెడ్డి, మండల అన్ని శాఖల అధికారులు, నాయకులు సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగిఉండాలి

## సీనియర్ బ్రాంచ్ మేనేజర్ కృష్ణారెడ్డి




మైదుకూరు, మేజర్‌న్యూస్ : సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలని సీనియర్ బ్రాంచ్ మేనేజర్ కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. సైబర్ నేరాల పట్ల అనునిత్యం అప్రమత్తంగా ఉండాలని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ కృష్ణారెడ్డి పిలుపు నిచ్చారు. మైదుకూరులోని వనిపెంట మహాత్మ జ్యోతిబాపూలే బి.సి వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల నందు మంగళవారం ఆర్థిక నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. భారతీయ రిజర్వ్ బ్యాంక్ వారి సహకారంతో హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన నేపథ్యంలో ఆర్థిక నేరాలు ఎక్కువ అవుతున్నాయని పేర్కొన్నారు. సైబర్ నేరాలు జరిగిన తక్షణమే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు తక్షణ ఫిర్యాదు చేయాలని, అలాగే స్థానిక సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాల్సి ఉంటుందని తెలియజేశారు. తమ కుటుంబ సభ్యులను కూడా ఈ విషయంపై అవగాహన కల్పించాలని విద్యార్థులకు ఆయన సూచించారు .పాఠశాల ప్రిన్సిపల్ వి.నిర్మల మాట్లాడుతూ అపరిచిత ఫోన్ కాల్స్ పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని, ఇటువంటి అవేర్నెస్ కార్యక్రమం తమ పాఠశాలలోఏర్పాటు చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. హెడ్స్ సంస్థ అధ్యక్షుడు కృష్ణయ్య యాదవ్ మాట్లాడుతూ సైబర్ క్రైమ్స్ నివారణపై తమ సంస్థ ద్వారా అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి ఒక్కరు వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు ఈ సందర్భంగా కళాజాత బృందం కె .ఎస్ రూరల్ మీడియా ప్రతినిధులు చక్కగా కళాజాత ద్వారా విద్యార్థులకు అధ్యాపకులకు సైబర్ క్రైమ్స్ పైన అవగాహన కల్పించడం అయినది అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు

# విశ్వం కళాశాలలో ఘనంగా విఇఇఇఏ అసోసియేషన్ ప్రారంభం

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** కురబలకోట మండలం, అంగళ్లు సమీపంలో ఉన్న విశ్వం ఇంజనీరింగ్ కాలేజీ నందు ఈఈఈ బ్రాంచ్ విద్యార్థులు ఒక ఉపయోగ పడేటట్లు అసోసియేషన్ ని మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జేఎన్టీయూ యూనివర్సిటీ కలికిరి నుంచి ఇఇఇ విభాగము నుండి ప్రొఫెసర్ అండ్ హెచ్ఓడి డాక్టర్ జి.నగేష్ కుమార్, విద్యుత్ శాఖ నుండి మదనపల్లి రీజియన్ సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.గంగాధర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.సురేంద్రనాయక్ అసిస్టెంట్ ఇంజనీర్ శంకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని వీఈఈఈ అసోసియేషన్ ను దిగ్విజయంగా ప్రారంభించారు. వీరందరూ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడి వారికి తగిన సూచనలు చేయడం జరిగినది. అసోసియేషన్ ద్వారా మీరు ఎన్నో ఇన్స్పిరేషన్ ఐడియాలని తీసుకొచ్చి వాటిని వస్తువులుగా మార్చాలని మీ ఈ కృషిలో మేమందరము కూడా పాలుపంచుకుంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ డి.రమణారెడ్డి మాట్లాడుతూ త్రిబుల్ ఈ అసోసియేషన్ లోగో చాలా ఇన్నోవేటివుగా ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమం నందు డీన్ పబ్లిక్ రిలేషన్స్ పూజారి అంజప్ప,హెచ్ఓడి డాక్టర్ సెంగోట్టైన్,అసోసియేట్ డీన్ డాక్టర్ హేమ కుమార్,అధ్యాపకులు చంద్ర,కిరణ్,అన్విత మరియు అనసూయ పాల్గొన్నారు. అదేవిధంగా వివిధ విభాగాధిపతులు మరియు డీన్ ఐక్యూఏసి డాక్టర్ సురేష్ బాబు,డీన్ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి డీన్ అల్యూమిని అఫైర్స్ డాక్టర్ శంకర్ నాయక్ పాల్గొన్నారు. వీరితోపాటు హెచ్ఓడి డిపార్ట్మెంట్ డాక్టర్ వసంత్ కుమార్,హెచ్ఓడి ఏఐడీఎస్ డాక్టర్ హేమశ్రీ, హెచ్ఓడి డాక్టర్ కళ్యాణి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం సజావుగా జరగాలని వీటి ద్వారా కొత్త టెక్నాలజీని అభివృద్ధి చేయాలని విశ్వం ఇంజనీరింగ్ కాలేజ్ చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి ఆకాంక్షించారు.



# సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ సేవలు అమోఘం

**– రాష్ట్ర ఉపాధ్యక్షులు మునిగోపాలకృష్ణకి నాగేంద్ర రెడ్డి ప్రశంస**



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఎన్.మునిగోపాల కృష్ణను మంగళవారం సత్య సాయి జిల్లా సమన్వయకర్త నాగేంద్ర రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాగేంద్ర రెడ్డి వారి సతీమణి సమంతకమణిలకు ముని గోపాల కృష్ణ దంపతులు సాదర స్వాగతం పలికారు. అలాగే అన్నమయ్య జిల్లా మరియు మదనపల్లె నందు సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలను గురించి వారికి వివరించారు. సీనియర్ సిటిజన్లకు ఏదైనా సమస్య వచ్చినా వాటిని పరిష్కరించడంలో తమ వంతు పాత్ర పోషిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ఇటీవల సుప్రీంకోర్టు వయో వృద్ధుల సంక్షేమం కోసం ఇచ్చిన తీర్పుకు విస్తృత ప్రచారం కల్పిస్తూ అవగహన పెంచుతున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా వయోవృద్ధుల ఆరోగ్యం విషయంలో అధిక ప్రాధాన్యతనిస్తూ వైద్యశిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అదేక్రమంలో లఘు చిత్రం ద్వారా వయోవృద్దులు ఆర్థిక ఇబ్బందులు ఎలా అధిగమించవచ్చు చైతన్య పర్చడం జరుగుతోందన్నారు. అలాగే సత్యసాయి జిల్లా సమన్వ యకర్త నాగేంద్ర రెడ్డి మాట్లాడుతూ తాము కూడ విశ్రాంత విద్యాశాఖ అధికారిగా వయోవృద్ధుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సత్యసాయి జిల్లాతోపాటు అనంతపురం జిల్లాలోనూ తమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. 2007 సీనియర్ సిటిజన్స్ సంక్షేమచట్టాన్ని గ్రామీణస్థాయి నుంచి వయోవృద్ధులకు అవగాహన పెంచే కార్యక్రమాలను వివిధ రూపాల్లో ముందుకు తీసుకెళ్తున్నట్లు తెలిపారు.

# రైల్వేకోడూరు అత్యాధునికంగా షరీఫ్ ఆటో లైనర్స్ భీగం తయారీ నూతనంగా ప్రారంభించడం జరిగినది

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు స్థానిక శివాలయం సెంటర్ ఎదురుగాఉన్నషరీఫ్ఆటోలైనర్స్ వారి భీగం తయారీ విధానం అత్యధికంగా సరికొత్త విధంగా బిగాలు తయారు చేసే విధంగా ఒక యంత్రాన్ని రూపొందించడం జరిగింది. అదేవిధంగా ఈ బీ గం తయారీ విధానాన్ని రైల్వేకోడూరునియోజకవర్గప్రజలందరూ ఉపయోగించుకోవాలని వారు కోరారు వారి వ్యాపార అభివృద్ధికి కుల మత వర్గ బేధాలు లేకుండా ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని వారు మీడియా వారికి తెలియజేయడం జరిగింది.



# విద్యార్థులు పట్టుదలతో చదివి తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాలి

**– ఎంవిఐ శివలింగయ్య,ఆదిత్య కళాశాల డైరెక్టర్ రామలింగారెడ్డి – అట్టహాసంగా శ్రీసాయిచైతన్య జూనియర్ కళాశాల ఫేర్ వెల్ పార్టీ**





**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** క్రమశిక్షణ,పట్టుదల విజయానికి సోపానాలని మదనపల్లె మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శివలింగయ్య,ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ సి.రామలింగారెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం రామతులసమ్మ కన్వెన్షన్ సెంటర్ నందు శ్రీసాయి చైతన్య జూనియర్ కళాశాల ఫేర్వెల్ పార్టీ అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వారితోపాటు విజయభారతి విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎన్.సేతు,జ్ఞానోదయ హైస్కూల్ కరస్పాండెంట్ కామకోటి ప్రసాదరావు,సెవెన్ హిల్స్ హైస్కూల్ కరస్పాండెంట్ రఘునాథ్ రెడ్డి,హెడ్ కానిస్టేబుల్ రామ్మూర్తి,విజేత శంకర్ యాదవ్, పురుషోత్తం,ప్రణీత్ రెడ్డి,గాయత్రి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ శంకర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా ర్థులకు ఇంటర్మీడియట్ ఎంతో కీలకమన్నారు. కావున విద్యార్థులు చెడుసావాసాలకు దూరంగా ఉండి క్రమశిక్షణతో ముందుకు సాగాలన్నారు. అధ్యా పకులు చెప్పిన పాఠాలను చక్కగా అవగాహన చేసుకుని అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలన్నారు. పట్టుదలతో చదివి అత్యుత్తమ ఫలితాలు సాధించి అటు కళాశాల యాజమాన్యానికి,ఇటు తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని సూచిం చారు. తమ ప్రయా ణంలో అడ్డంకులు ఎదురైనా వాటిని అధిరో హించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం కళాశాల చైర్మన్ కె.నిర్మల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవేర్చాలన్నారు. చెడు అలవాట్లు దూరంగా ఉండి,ఓర్పు,సహనం, కృషి, పట్టుదల వంటి మంచి లక్షణాలను పెంపొందించు కోవాలన్నారు. ప్రతి ఏడాది తమ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నారని,ఇది కళాశాలకు,వారి తల్లిదండ్రులకు గర్వకారణమన్నారు. కళాశాల విద్యార్థులకు విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు,క్రీడలలో ప్రోత్సహిస్తున్నామని ఆయన తెలిపారు. సీనియర్ విద్యార్థులు,జూనియర్ విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలన్నారు. తమ ఆహ్వానం మేరకు ఫేర్వెల్ పార్టీకి విచ్చేసిన అతిథులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రెసిడెంట్ రాజేశ్వర్ రెడ్డి,ప్రిన్సిపాల్ ధనుంజయ రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ నరసింహులు, ఏ.ఓ ఆనంద రెడ్డి మరియు అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# భారత షూటింగ్ బాల్ జట్టుకి ఎం.యూసఫ్ బాషా ఎంపిక

**– అభినందించిన పలువురు ప్రముఖులు**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** నేపాల్ దేశంలో ఫిబ్రవరి 1వ తేదీ నుంచి 3 తేదీ వరకు జరగబోయే 2 ఏషియన్ షూటింగ్ బాల్ పోటీలలో పాల్గొనే భారత జట్టులోకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్నమయ్య జిల్లా మదనపల్లి పట్టణానికి చెందిన సీనియర్ షూటింగ్ బాల్ క్రీడాకారుడు మహమ్మద్ యూసఫ్ బాషా ఎంపికైనట్లు షూటింగ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నుంచి ఉత్తర్వులు అందాయి. క్రీడాకారుడు ఈనెల 30వ తేదీ ఢిల్లీలో జరిగే శిక్షణ శిబిరంలో పాల్గొంటాడు. భారత జట్టుకి ఎంపికైన క్రీడాకారునికి ఆంధ్రప్రదేశ్ షూటింగ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి పరుశురాముడు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. దక్షిణ భారత దేశం నుండి మదనపల్లికి చెందిన యూసఫ్ ఎంపిక కావడం మన మదనపల్లికి గర్వకారణమని మరియు అన్నమయ్య జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ క్రీడాకారుడు కావడం చాలా సంతోషాన్నిచ్చిందని అన్నమయ్య జిల్లా కార్యదర్శి గౌతమి నరేష్ తెలిపారు. యూసఫ్ అంతర్జాతీయ పోటీలలో రాణించి దేశానికి మంచిపేరు తీసుకురావాలని కోచ్,అన్నమయ్య షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు రమణారెడ్డి,వైస్ ప్రెసిడెంట్ రెడ్డి శ్రీనివాస్,సాగర్,కోశాధికారి సాయిశేఖర్ రెడ్డి,సభ్యులు నాగేంద్ర ప్రసాద్,పవన్, సురేష్, సయ్యద్ బాషా, భారతి,మురళీ, క్రీడా భారతి అధ్యక్షులు దిలీప్ కుమార్, విజయ్ కుమార్,కరాటే సురేష్,క్రికెట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్ కుమార్,ఫుట్ బాల్అసోసియేషన్కార్యదర్శి మురళీధర్ ,వ్యాయామ ఉపాధ్యాయులుఖాదర్ బాషా,సీనియర్ క్రీడాకారులు మురళీ,ఉదయ్,శ్రీకుమార్ అభినందించారు.

# అన్వేషణ-25లో మిట్స్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**– అభినందించిన కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్ చౌదరి**





**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) విద్యార్థులు కుప్పంలోని అగస్త్య క్రియేటివిటీ క్యాంపస్‌లో జరిగిన స్థిరమైన జీవనం కోసం ఆవిష్కరణ పరిష్కారాలు అనే థీమ్‌పై కేంద్రీకృతమైన వినూత్న కార్యక్రమం అన్వేషణ 2024–25లో తమ విద్యార్థులు ప్రతిభ కనపరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ డేటా సైన్స్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్లు బి.భాస్కర్ బి.విద్యాశ్రీల సహాయ,సహకారంతో విద్యార్థులు చేసిన ప్రాజెక్టులకు నగదు బహుమతులు పొందినట్లు ఆయన అన్నారు. బి.టెక్ రెండవ మరియు మూడవ సంవత్సరము కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ డేటా సైన్స్ చదవుతున్న సి.బాలాజీ, డి.చందులకు వారు చేసిన ప్రాజెక్టుకు రూ.8 వేల నగదు బహుమతి లభించిందని, ఎస్.నౌషాద్, పి.మనోజ్ కుమార్, ఎం.యువజ్యోతి, ఎ.శ్రావ్య, ఎం.సాయి జస్వంత్ కె.సాయి బాలాజీ లకు కన్సోలేషన్ బహుమతులను అందజేసినట్లు ఆయన అన్నారు. ఆవిష్కరణ,సృజనాత్మకతస్థిరత్వాన్ని ప్రేరేపించడానికి ప్రోత్సహిం చడానికి నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో తమ విద్యార్థులతోపాటు అంగళ్ళు జిల్లాపరిషత్‌స్కూల్‌విద్యార్థులు ఇందులో పాల్గొన్నట్లు ఆయన అన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్లు బి.భాస్కర్ బి.విద్యాశ్రీలకు ప్రశంసా అవార్డులను అందజేశారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థులను గైడులుగా వ్యవహరించిన అధ్యాపకులను కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్. విజయ భాస్కర్ చౌదరి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువ రాజ్,విభాగాధిపతి డాక్టర్ కుసుమ అధ్యాపక బృందం తదితరులు అభినందనలు తెలియజేశారు.

# అక్రమంగా,తొలగించిన ఏపీఎండిసీ, పబ్లిక్ స్కూల్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

– గుంతకల్లు రైల్వే డిఆర్‌సి సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** ఓబులవారిపల్లి మండలం ఏపీ ఎంబీసీ మోడల్ స్కూల్ కార్మికులను అక్రమంగా,తొలగించిన ఏపీఎండిసీ, పబ్లిక్ స్కూల్ కార్మికులను, విధులలోకి తీసుకోవాలని ఏపీఎండిసి కార్మికులకు అండగా న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించిన గుంతకల్లు రైల్వే డి ఆర్ సి సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి ఓబుళవారిపల్లి మండలంలోఏపీఎండిసీ పబ్లిక్ స్కూల్ గత మూడు సంవత్సరాలుగా పనిచేసిన పదిమంది సబ్ స్టాఫ్ సిబ్బందిని, తొలగించడం అన్యాయమని తక్షణం వారిని విధులలోకి తీసుకోవాలని గుంతకల్ రైల్వే డిఆర్ సి సభ్యులు తల్లం భరత కుమార్ రెడ్డి, డిమాండ్ చేశారు. స్కూల్ గేటు వద్ద, సిఐటియు ఆధ్వర్యంలో, రెండో రోజు, నిర్వహింస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరంలో దీక్ష చేపట్టిన వారికి మద్దతుగా దీక్షలో పాల్గొన్నారు ఈ సందర్భంగా తల్లెం భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రామానికి చెందిన గ్రామస్తునిగా రాజకీయాలకు అతీతంగా అండగా ఉండి న్యాయ పోరాటం చేస్తానన్నారు ఈ కార్మికులందరు ఏపీ ఎండి సంస్థకు ఇల్లు భూమి ఇచ్చిన నిర్వాసిత,కార్మికులన్నారు మూడు నెలలు, పని చేయించుకొని, జీతాలు ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. మహిళలు మండుటెండలో, నిరాహార దీక్షలు చేపట్టి రొండో రోజు గడుస్తున్న ప్రజాప్రతినిధులు, సంబంధిత ఉన్నతాధికారులు స్పందించలేదని ఆవేదన వ్యకం చేశారు టెండర్ లేకుండా కాంట్రాక్టర్ మహేష్ కు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు.ఈ రిలే నిరాహార దీక్ష న్యాయపోరాటానికి సంపూర్ణ మద్దతు ఇస్తునానన్నారు.



# జాతీయ జంబోరి వేడుకలకు సంబేపల్లి విద్యార్థులు



**సంబేపల్లి, మేజర్‌న్యూస్ :** తమిళనాడులోని తిరుచురాపల్లిలో నిర్వహించనున్న స్కౌట్స్ అండ్ గైడ్స్ డైమండ్ జూబ్లీ జంబోరి వేడుకలకు అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన స్కౌట్స్ విద్యార్థులు మంగళవారం తరలి వెళ్లారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుండే కాకుండా ఇతర దేశాల నుండి దాదాపు 25 వేల మంది హాజరయ్యే ఈ వేడుకలను ఈనెల 28వ తేదీ నుండి ఫిబ్రవరి 3వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా సెక్రెటరీ మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ నందు 4 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే జాతీయ జంబోరి అనేది విద్యార్థులకు ఒక పండుగ లాంటిదన్నారు. ఇలాంటి జాతీయజెంబోరివేడుకలకుమావిద్యార్థులువెళ్లడంచాలాఆనందంగా ఉందన్నారు ఇందులోఇతర దేశాలతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాల సాంస్కృతిక కార్యక్రమాలప్రదర్శన,ఫుడ్ఎగ్జిబిషన్,మార్చ్‌ఫాస్ట్, యోగ, క్యాంప్ ఫైర్ తదితర విభాగాల్లోవిద్యార్థులమధ్యపోటీఉంటుందన్నారు.ఈజంబోరి వేడుకలకు అన్నమయ్యజిల్లానుండి6మందివిద్యార్థులనుఎంపిక చేసి పంపడం జరిగిందన్నారు.

# వధూవరులకు శుభకాంక్షలు తెలిపిన వైసిపి నాయకులు మందల నాగేంద్ర



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు మండలం స్థానిక పాత బజార్ లో బత్యాలభవన్లో లత్తీఫ్ వలిమకార్యక్రమంలో పాల్గొని వధూవరులకు శుభకాంక్షలుతెలియచేస్తున్నా రైల్వే కోడూరు వైసిపి ఏపీ టూరిజం మాజీ డైరెక్టర్ మందలనాగేంద్ర,బండారుసుభద్రమ్మ,మారెలరాజేశ్వరమ్మ,అరుణ, శంకరయ్య,సుబ్బరాయుడుపాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

# కార్యాలయ సముదాయంలో కనిపించని స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ సేవ

**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం రాష్ట్ర ప్రభుత్వంఅత్యంతప్రతిష్టాత్మకంగాకార్యాలయపరిసరాలు గ్రామీణ ప్రాంతాలు ముఖ్యంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అనే లక్ష్యంతో ప్రతినెల మూడవ శనివారం కచ్చితంగా ఈ కార్యక్రమం చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం తెలియజేస్తూ ఉంటే చిట్వేలి మండలంలో మండల అధికారులకు ఆ విషయం తెలియనట్లు ఉంది తాసిల్దార్ కార్యాలయ వెనుక భాగం మరియు ఎంపీడీవో తాసిల్దార్ కార్యాలయం మధ్య భాగంలో అపరిశుభ్రంగాఉన్నప్పటికీ కూడా కార్యాలయ అధికారులకు తమ కార్యాలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి ఆలోచన లేకపోవడం ఎంతవరకు సమంజసమని మండల ప్రజలు తీవ్రస్థాయిలో విమర్శిస్తున్నారు గ్రామీణ ప్రాంతాల్లోనూ పట్టణ ప్రాంతాల్లోనూ ప్రజలకు తెలియజేయవలసిన అధికారులు తమ కార్యాలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోకుండా ఉన్నపుడు ప్రజలకు వీరు ఏ విధంగా తెలియజేస్తారని విమర్శలు వస్తున్నాయి కేవలం సమావేశాలకు ర్యాలీలకుమాత్రమే అధికారులు పరిమితమవుతున్నారా లేకపోతే చర్యలకు ఉపక్రమిస్తారా అన్నది వేచి చూడాలి





# ఏపీఎండీసీలో అక్రమ స్కూల్ టెండర్‌ను రద్దు చేసి టెండర్స్ పిలవాలని సీఐటీయూ డిమాండ్

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** ఓబులవారిపల్లి మండలంలో మంగంపేట ఏపీఎండీసీ స్కూల్ లో టెండర్ ను పిలిచి ఏపీఎండీసీ యాజమాన్యం వారు అక్రమ పద్ధతిలో ఒక స్కూల్ కాంట్రాక్టర్ కి కోట్లు కట్టబెట్టటం చట్ట విరుద్ధం ఈ అక్రమ స్కూల్ కాంట్రాక్టు ను రద్దుచేయాలనీ సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. రామాంజులు డిమాండ్ చేశారు. మంగళవారంసీఐటీయూ జిల్లా అధ్యక్షులు సి హెచ్ చంద్రశేఖర్ అధ్యక్షతన రెండో రోజుకూడా స్థానిక ఏపీఎండీసీ స్కూల్ గేటు వద్ద జరుగుతున్న రిలేదీక్ష లకు జిల్లాకేంద్రం నుండి ముఖ్య అతిధిగా వచ్చిన సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. రామాంజులు దీక్షలనుద్దేశించి మాట్లాడుతూ అకారణంగా తొలగించిన సబ్ స్టాఫ్ 10 మంది పారిశుధ్య విభాగం లో గత మూడు సంవత్సరాలనుండి మహిళలు కేవలం 8 వేల రూపాయల తో పని చేస్తా ఉంటే వారిని జనవరి ఒకటో తేదీ నుండి నోటిమాట ద్వారా మీరు విధులకు రావద్దని స్కూల్ యాజమాన్యం నిర్ధాక్షణంగా గెంటివేశరన్నారు.వీరికి ఐడి కార్డు బ్యాంకు అకౌంట్ అటెండెన్స్ మస్టర్ కూడా ఉందని తెలిపారు. 20 రోజులుగా కాంట్రాక్టర్ ని యాజమాన్యం ను వేడుకున్నా ఫలితం లేక రిలేదీక్ష చేపట్టినట్లు తెలిపారు. అక్టోబర్ నవంబర్



డిసెంబర్ మూడు నెలలు వేతనాలు వెంటనే చెల్లి%శీ%చాలని కోరారు. స్కూల్ పిల్లలు 500 ఉన్నప్పుడు తీసుకున్నారని, ఇప్పుడు 1100 పిల్లలుంటే స్వీపర్ల సంఖ్య పెంచాలని ఉన్నవారిని తొలగించడం అన్యాయం అని మిగతావారి మీద తీవ్రపని భారమన్నారు. కూటమి ప్రభుత్వం 20 లక్షలు ఉద్యోగాలిస్తామని ఉన్న ఉద్యోగాలు తొలగిస్తూ కాంట్రాక్టర్ లకు వంత పాడడం ఉపసంహరించుకోవాలన్నారు. విధుల్లోకి తీసుకునేంతవరకు సీఐటీయూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ స్టాఫ్ మహిళలు లత, చిట్టెమ్మ, లక్ష్మీదేవి, ప్రసన్న,వరలక్ష్మి మౌనిక, రాణి బేబీ పాల్గొన్నారు.

# సాలిగ్రామ శ్రీనివాసాచార్యుల సేవలు వెలకట్టలేనివి

– టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాష్ రెడ్డిచే ఘనసన్మానం



**వాల్మీకిపురం,మేజర్‌న్యూస్ :** వాల్మీకిపురం షిరిడి సాయి సాలిగ్రామ తిరునారాయణ ధార్మిక సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు,అర్చకులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు సేవలను కొనియాడుతూ టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి ఘనంగా సన్మానించారు.మంగళవారం తిరుపతి నేషనల్ వేదిక్ యూనివర్సిటీలో జరిగిన జాతీయ ఆగమ సదస్సు కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తమిళనాడుకు చెందిన 10 మంది అర్చకులను సన్మానించారు. పాంచారాత్రాగమ విభాగాల్లో సేవలు, అనువంశిక అర్చకులును భానుప్రకాష్ రెడ్డి శాలువలతో సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. తరిగొండ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ అర్చకులు కే. కృష్ణప్రసాద్ బట్టర్ ను సన్మానించారు. కార్యక్రమంలో నేషనల్ వేదిక్ యూనివర్సిటీ వీసీ రాధాకృష్ణ, ఆగమ సదస్సు కోఆర్డినేటర్ విష్ణు భట్టాచార్యులు, తిరుపతి, శ్రీకాళహస్తి, కంచి, తిరువన్నామలై, తదితర ప్రాంతాల నుంచి అర్చకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మిస్సింగ్ సిటిజన్ సర్వేను వేగవంతం చేయండి

– ఏఎన్ఎంలకు ఎంపీడీవో ఆదేశం



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామీణ ప్రాంతాలలో మిస్సింగ్ సిటిజన్ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని మదనపల్లె ఎంపీడీవో తాజ్ మస్రూర్ ఏఎన్ఎంలకు ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మదనపల్లె మండల పరిధిలోని ఏఎన్ఎంలతో ఎంపీడీవో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో తాజ్ మస్రూర్ మాట్లాడుతూ కుటుంబంలో ఉన్న పెద్దవాళ్లు ప్రత్యేక రేషన్ కార్డు కలిగి ఉంటున్నారని,వారు ఏ కుటుంబానికి చెందినవారో త్వరగా గుర్తించాలన్నారు.ముఖ్యంగా ఆరోగ్యశ్రీ కింద ఎవరెవరైతే లబ్ది పొందారో,వారి కుటుంబ వివరాలు మరియు వారు లబ్ధి పొందుతున్న సంక్షేమ పథకాల వివరాలను తెలుసుకొని నివేదికను త్వరగా కార్యాలయానికి చేర్చాలన్నారు. సర్వే సమయంలో క్షేత్రస్థాయిలో ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించి సర్వే పూర్తి చేసేందుకు అనువైన మార్గాన్ని సూచిస్తామన్నారు.విధుల్లో ఎవరూ అలసత్వం వహించద్దని ఇచ్చిన లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలన్నారు.నిర్లక్ష్యంగా పనిచేసిన సర్వే పూర్తి చేయకపోవడానికి కారణాలు చూపిన ఉపేక్షించేది లేదన్నారు.కావున ప్రభుత్వ ఆదేశాల మేరకు మిస్సింగ్ సిటిజన్ సర్వేను సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు.

# వాకచర్ల కమలమ్మ మృతికి నివాళులర్పించిన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రమేష్ బాబు,ఆర్యవైశ్యులు

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు స్థానిక గాంధీనగర్ లో నివాసం ఉంటున్న వాకచర్ల కమలమ్మ మృతికి నివాళులర్పించిన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రమేష్ బాబు మరియు కమిటీ మెంబర్లు మరియు ఆర్యవైశ్యులు అందరూ పాల్గొని ఆమెకు ఘనంగా నివాళులర్పించడం జరిగినది.



# ఫిబ్రవరి 1న కాశీ మహా పాదయాత్ర



సింహాద్రిపురం, మేజర్‌న్యూస్ : సింహాద్రిపురం మండలం కసనూరు నుంచి ఫిబ్రవరి 01తేదీన కాశీ మహా పాదయాత్ర ప్రారంభిస్తున్నట్లు శివయ్య గారి సాంబశివరెడ్డి పేర్కొన్నారు. ఈ కాశి మహా పాదయాత్ర దాదాపుగా 45 రోజులపాటు కొనసాగు తుందని ఆయన వివరించారు. ఈ పాదయాత్ర పులివెందులలో ప్రారంభమై ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర మధ్యప్రదేశ్, ఉత్త రప్రదేశ్ రాష్ట్రాల మీదుగా కొనసాగుతుందని ఆయన వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్లోని కర్నూలు, తెలంగాణలోని హైదరాబాద్, ఆదిలాబాద్, మహారాష్ట్రలోని నాగపూర్ , మధ్యప్రదేశ్ లోని జబల్పూర్ మీదుగా కొనసాగుతుందన్నారు. ప్రపంచ శాంతి కోసం అందరూ బాగుండాలని ఈ పాదయాత్ర చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. పాదయాత్రలో పాల్గొన్న దలచిన వారు9704288772 అనే నెంబర్కు సంప్రదించాలని ఆయన వెల్లడించారు. ఆసక్తి కలిగిన వారు ఈ పాదయాత్రలో పాల్గొనవచ్చునని ఆయన తెలిపారు.

# 12వ పిఆర్‌సిని అమలు చేయాలని డిమాండ్



**కలసపాడు, మేజర్‌న్యూస్ :** యుటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ బాల జోజి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు 12వ పిఆర్‌సిని అమలు చేయడంలో జాప్యం తగదని, తక్షణమే పి ఆర్ సి ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య (యూ టీ ఫ్ ) నూతన సంవత్సరం క్యాలెండర్, డైరీ మరియు స్టిక్కర్స్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా పరిషత్ హై స్కూల్ శంఖవరం ప్రధానోపాధ్యాయులు కృష్ణ నాయక్. పాఠశాల ఉపాధ్యాయుని, ఉపా ధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో కలసపాడు మండల యుటిఎఫ్ అధ్య క్షుడు బాల ఓబయ్య, ట్రెజరర్ సురేష్ రవికుమార్, కౌన్సిలర్ గురయ్యా ఉపా ధ్యాయ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యను ప్రమాదంలోకి నెట్టవద్దు

### ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి



కలసపాడు, మేజర్‌న్యూస్ : సంస్క రణల పేరుతో ప్రభుత్వ ప్రాథమికవిద్యను ప్రమా దపుటంచుల్లోకి నెట్టవద్దని ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి కోరారు. మంగళవారం కలసపాడులో నిర్వహిం చిన కార్యక్రమంలో రమణారెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వం చేపట్టిన పాఠశాలల విలీన ప్రక్రియకు సంబంధించిన జివో నెంబరు 117 ను రద్దు చేయాలని ఉపాధ్యాయసంఘాలు డిమాండ్ చేయగా, అందుకు స్పందించిన ప్రస్తు త ప్రభుత్వం ఆ జివోను రద్దు చేసి, మెరుగైన వ్యవస్థను అందుబాటులోకి తెస్తామ నడం ఆహ్వానిస్తున్నామన్నారు. కానీ ఉన్నతాధికారులు సంఘాలతో చర్చలు జరిపే సంధర్భంలో చేసిన ప్రతిపాదనలకు భిన్నంగా కసరత్తు ప్రారంభించినట్లు వార్తలు వస్తున్నాయన్నారు.పంచాయితీ పరిధిలోని 3 కి.మీ దూరంలోని పాఠశాలల యంద లి 3,4,5 తరగతులను కొత్తగా ఏర్పాటు చేయబోతున్న ఆదర్శప్రాథమిక పాఠశా లలకు తరలించడం వలన ఆయా గ్రామాలలోని విద్యార్థులు ప్రభుత్వవిద్యకు దూర మయ్యే అవకాశం ఉందన్నారు.ట్రాన్స్ పోర్టు అలవెన్సు ఇచ్చినా ఎలాంటి ఉప యోగం లేదన్నారు. ప్రతి పంచాయితీలో ఒక ఆదర్శ ప్రాథమికపాఠశాల ఏర్పాటు చేసి, తరగతికి ఒక ఉపాధ్యాయుడు, మౌళిక వసతులు కల్పించాలే తప్ప పక్క గ్రామాలలోని స్కూళ్లలో 3,4,5 తరగతులను లేకుండా చేయడం సమంజసంగా లేదన్నారు.దీని వలన ఏకోపాధ్యాయ పాఠశాలలు పెరిగి విద్యాప్రమాణాలు పడిపోయే అవకాశం ఉందన్నారు.ఈ విధంగా చేయడం వలన డ్రాపవుట్స్ పెరిగే అవకాశం ఉందన్నారు.ప్రతి పాఠశాలలో 1 నుండి 5 తరగతులు ఉన్నపుడు మాత్ర మే గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులు ప్రాథమికవిద్యను అభ్యసించే అవకాశం ఉంది.అదే విధంగా 3 కి.మీ ల పరిధిలో ప్రాథమికోన్నత పాఠశాల లేదా హైస్కూల్ లేనపుడు వాటిని కొనసాగించడమా లేక హైస్కూల్ గా అప్ గ్రేడ్ చేయాలే తప్ప మూసివేస్తామనే ప్రతిపాదనలు విరమించుకోవాలన్నారు. ఒకవేళ కొనసాగించినా ఎస్జీటీలతో బోధన గావిస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు.75 మందికి పైబడిన ఉన్నత పాఠశాలలకు హెచ్.యం పోస్టు ఇచ్చి,120 మంది ఉంటేనే ప్రాథమిక పాఠశాలలకు హెచ్.యం పోస్టు ఇస్తామనడం సరికాదన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి, ప్రభుత్వ పాఠశాలలను అథఃపాతాళానికి నెట్టివేసేలా ఉన్న జివో నెంబరు 117 రద్దు సవరణలపై పునరాలోచించి,ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా చర్యలు చేపట్టాలన్నారు.

# 30 తేదీ కడప ఉక్కు కోసం జరిగే జీపు జాతాను జయప్రదం చేయండి :సిపిఎం పార్టీ

జమ్మలమడుగు మేజర్ న్యూస్:విభజన చట్టంలో హామీల లో భాగం కడప ఉక్కు పరిశ్రమ అని స్థానిక ఎన్జీవో కార్యాలయంలో ఉక్కు సాధన కోసం చేపట్టిన జిల్లా జీపు జాతను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కరపత్రాలను సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. మనోహర్ విడుదల చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ కడప ఉక్కు రాయలసీమ హక్కు అనే నినాదంతో ప్రతి ఒక్కరూ ఉద్యమంలోకి కలసి రావాలని పిలుపునిచ్చారు. ఈనెల 30,31 న రెండు రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా జరిగే సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో జీపు జాతా నిర్వహించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ఫిబ్రవరి 1,2,3 లో నెల్లూరు లో మూడు రోజుల పాటు సీపీఎం రాష్ట్ర మహ సభలు జరుగుతున్నాయని వాటి జయప్రదనికి కడప ఉక్కు ప్రధాన డిమాండ్‌తో రాష్ట్ర మహ సభలలో చర్చి స్తారని అందుకు కొనసాగింపుగా జిల్లా లో ఈనెల 30 న జమ్మలమడుగు లో జీపూ జాతా ప్రారంభమై ఉదయం 10:30 గంటల సమయంలో గాంధీ సర్కిల్ వద్ద సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సభకు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ గేయానంద్,డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న హాజరుకానున్నారు.అనంతరం ముద్దనూరు కు మధ్యాహ్నం చేరుకుంటుందని సెంటర్ లో సమావేశం నిర్వహించి మాట్లా డటం జరుగుతుందని అన్నారు. అనంతరం పులివెందులకు వెళుతుందని అన్నారు. 30,31 ఇలా 2 రోజుల పాటు జిల్లాలో అన్ని ప్రాంతాలలో జీప్ జాతా ను జరిపి అన్ని నియోజకవర్గాల్లో సమావేశాలు జరిపి నెల్లూరు కు



చేరుతుందన్నారు.ఇక్కడ ఉక్కు పరిశ్రమ వస్తే రాయలసీమ మొత్తం చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని తద్వారా జిల్లా,రాయలసీమ మొత్తం అభివృద్ధి చెందే అవకాశం వుంది అన్నారు.మన రాయలసీమ జిల్లా వాసులే ముఖ్యమంత్రులు మారుతున్నారే తప్ప కడప ఉక్కు పరిశ్రమకు పునాదులు పడటం లేదన్నారు.కావున జరిగే సీపీఎం జీపు జాతా జయప్రదం చేయాలని ప్రజలు,యువకులు,విద్యార్థులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నాం అన్నారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి జి. ఏసుదాసు పట్టణ కమిటీ సభ్యులు ఏ వినయ్ కుమార్, కమల్ భాష పట్టణ నాయకులు, వెంకటస్వామి ,దివాకర్ నన్నే, దస్తగిరి పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ హామీల అమలు పై చేతులెత్తేసిన చంద్ర బాబు

### ఇది నమ్మక ద్రోహం.నమ్మించి మోసం చేయడమే !ప్రజలకు క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలి.

### డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

**వేంపల్లి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఊహించిన దాని కంటే దిగజారి పోయింది. రాష్ట్రాన్ని గాడిన పెట్టాలంటే కొంత ఆలస్యం అవు తుంది. అప్పటి వరకూ సంక్షేమ పథకాలు, సూపర్ సిక్స్ హామీలు అమలు చేయలేం. ప్రజలపై పన్నుల భారం తప్పదని ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు చెప్పడం దురదృష్ట కరం, సిగ్గు చేటని రాజ్య సభ మాజీ సభ్యు లు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికలకు ముందే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేదని చంద్రబాబుతో సహా అందరికీ తెలుసని తులసి రెడ్డి అన్నారు. రాష్ట్రాన్ని జగన్ అప్పుల కుప్ప చేశాడు.14 లక్షల కోట్ల రూపాయల అప్పు వుంది. అయినప్పటికీ నేను సంపద సృష్టిస్తా, ఇప్పుడున్న అన్ని పథకాలు అమలు చేస్తా, అదనంగా సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తా, అదనపు పన్నుల భారం, చార్జీల భారం మోపను.టిడిపి కూట మిని గెలిపించమని ఎన్నికల సందర్భంగా చంద్రబాబు ప్రజలను కోరారు. అధికారంలోకి వస్తె నెలకు రూ 3000 లు నిరుద్యోగ భృతి ఇస్తాం. తల్లికి వందనం పథకం క్రింద స్కూలుకు వెళ్ళే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ 15000లు ఇస్తాం.అన్నదాత సుఖీభవ పథకం క్రింద ప్రతి రైతుకు ఏటా రూ20,000 ఇస్తాం.బీసీ, ఎస్సీ, ఎస్టీ,ముస్లిం మైనారిటీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తాం.19- 59 సం వత్సరాల మధ్య వయసు వున్న ప్రతి మహిళకు నెలకు రూ 1500 ఇస్తాం అని చంద్రబాబు,కూటమి నాయకులు దండోరా వేశారు. ప్రజలు నమ్మి ఓట్లు వేశారు. అధికారంలోకి వచ్చారు. ప్లేటు ఫిరాయించారు.కూటమి నాయ కులు చెప్పిన దానికంటే అప్పు తక్కువగా వుంది. ఎన్నికలకు ముందు రు 14 లక్షల కోట్ల అప్పు వుందనీ చెప్పారు.ఇప్పుడేమో రు 9.50 లక్షల కోట్ల అప్పు



మాత్రమే వుందనీ చెబుతున్నారు.ఈ నేపథ్యం లో సూపర్ సిక్స్ హామీలను సూపర్ గా అమలు చేయాలి.అదనపు పన్నుల భారం వేయకూడదు. ఇందుకు విరుద్ధంగా సంక్షేమ పథకాలు అమలుచేయలేమని చెప్పడం శోచనీయం,ఇప్పటికే విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో రు 15,485 కోట్ల అదనపు భారం మోపారు.ఇది చాలక వచ్చే నెల 1నుంచి రిజిస్ట్రేషన్ చార్జీలు 20 శాతం పెంచాబోతున్నారు. ఇది నమ్మక ద్రోహం, నమ్మించి మోసం చేయడమే.చంద్ర బాబు, కూటమి నాయకులు ప్రజలకు క్షమాపణ చెప్పి రాజీనామా చెయ్యాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ధ్రువకుమార్ రెడ్డి, సుబ్రమణ్యం, రామ కృష్ణ, చెన్నకేశవ, ఆమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, నాగరాజు, రమణ, సుబ్బరా యుడు, వేమా నాగరాజ, వేమయ్య, రవి, వెంకటేష్, మహబూబ్ బాషా, మదార్, తదితరులు పాల్గొన్నారు.

# రవితేజా రెడ్డి భౌతికకాయానికి నివాళు లర్పిస్తున్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి



**గోపవరం, మేజర్‌న్యూస్:** బద్వేల్ మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షులు సుందర్ రామిరెడ్డి అన్న మాధవరెడ్డి కుమారుడు రవితేజా రెడ్డి అకస్మాత్తుగా మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి గారు వారి ఇంటికి వెళ్లి రవితేజా రెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదా ర్చి అధైర్యపడవద్దు ధైర్యం చెప్పారు కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీ నర్ల సమన్వయకర్త రమణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, అట్లూరు మండల కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి, మాధవరెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ నాగ సుబ్బారెడ్డి, జిల్లా సెక్రెటరీ నాగేశ్వరరావు, రఘురాం రెడ్డి, ప్రభాకర్ రెడ్డిపార్టీ నాయకుల తదితరులు పాల్గొన్నారు.

# 2 రోజులపాటు నీటి సరఫరా బంద్

### మున్సిపల్ కమిషనర్ వెంకట రామిరెడ్డి

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్:**మున్సిపాలిటీ పరిధిలో జనవరి 30 తేదీ మరియు 31వ తేదీ 2 రోజులు నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ వెంకట రామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మలమడుగు మున్సిపాలిటీకి సంబంధించిన త్రాగు నీటి సరఫరా చేసే దొమ్మరనంద్యాల త్రాగునీటి ట్యాంకు శుభ్రం చేస్తున్నందున మరియు కొన్ని మరమ్మత్తు పనులు చేస్తున్నందున ఈనెల 30, 31 తేదీల్లో 2 రోజులపాటు నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. కావున ఈనెల 29వ తేదీ చేసే నీటి సరఫరా లోనే మిగతా 2 రోజు లకు సరిపడా నీటిని పట్టుకొని ప్రజలు నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని కమిషనర్ తెలిపారు.ఈమేరకు పట్టణంలోని ఎంపీడీవో ఆఫీస్ రోడ్డు, అమ్మవారిశాల వీధి, ముచ్చర్ల వీధి, అంబా భవాని టెంపుల్ వీధి, చాకలి వీధి, కుమ్మరి వీధి, మార్వాడి వీధి, గూడుమస్తాన్ దర్గా వీధి, నమాజ్ కట్ట వీధి, డొంక వీధి, రోటరీనగర్, సొసైటీ కాలనీ, నేతాజీ నగర్ కాలనీ, ఎత్తపు వారి కాలనీ, బ్యాంకు కాలనీ, దిగువపట్నం కాలనీ, లక్ష్మీ నగర్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, భాగ్యనగర్ కాలనీ, రామిరెడ్డి పల్లె రోడ్డు, పెద్ద పసుపుల మోటు, వినాయక్ నగర్ కాలనీ, టీచర్స్ కాలనీ, బాలాజీ నగర్, ఆర్టీసీ బస్టాండ్ వీధులు తదితర ప్రాంతాల్లో 2 రోజులపాటు నీటి సరఫరా నిలిపి వేయడం జరుగు తుందని ప్రజలు ఈవిషయాన్ని గమనించి వీటిని పొదుపుగా వాడుకోవాలని కమిషన్ వెంకటరామిరెడ్డి తెలిపారు.